K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 201, పేజీలు - 09
గురువారం, అక్టోబర్ 19, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# నేనంటే నేను సీఎం

## గెలవకముందే కాంగ్రెస్ లో సీఎంల గోల



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెంగాణ అసెంబ్లీ ఎన్నికలకు మరో నెల రోజులే గడువు ఉంది. ఈసారి అధికార బీఆర్ఎస్‌ను ఎలాగైనా గద్దె దించాలని కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది. బీఆర్ఎస్ ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ప్రచారంలోకి కూడా అగ్రనేతలను దించుతోంది. మరోవైపు ప్రజల్లో బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకత ఉందన్న అంచనాలు వేస్తోంది. సర్వేలు కూడా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాదని అంచనా వేస్తున్నాయి. పార్టీల సర్వేలు కూడా అదే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పట్టు బిగిస్తోంది. కర్ణాటక ఎన్నికలు ఇచ్చిన బూస్ట్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణం చేస్తాడని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇందుకు డిసెంబర్ 9న ముహూర్తం ఫిక్స్ చేశారు. ఎల్‌బీ స్టేడియంకు అందరూ రావాలని ఆహ్వానించారు.

### బయటకు వస్తున్న సీఎంలు

కాంగ్రెస్ గెలుపుపై క్రమంగా ధీమా పెరుగుతుండడంతో పార్టీలో అసలు రాజకీయం మొదలవుతోంది. ఆలు లేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్న చందంగా పూర్తిస్థాయి అభ్యర్థులనే కాంగ్రెస్ ఇంకా ప్రకటించలేదు. కానీ టీపీసీసీ చీఫ్ సీఎం ప్రమాణ స్వీకారానికి ముహూర్తం పెట్టేశారు. తానే సీఎం అభ్యర్థి అన్నట్లుగా ఇండికేషన్ ఇచ్చారు.

6లో ▶

## దేశంలో భారీగా న్యాయమూర్తుల
# నియామకాలు, బదిలీలు

**- 16 మంది న్యాయమూర్తుల బదిలీ - 17 మంది న్యాయమూర్తుల నియామకం**
**- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేపట్టారు. 16 మంది న్యాయమూర్తులను బదిలీ చేయగా, 17 మంది న్యాయమూర్తుల నియామకం చేపట్టారు. ఈ మేరకు కేంద్ర న్యాయ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. ఈ ప్రక్రియలో ఏపీ హైకోర్టుకు కొత్తగా నలుగురు అదనపు జడ్జిలను నియమించారు. ఇప్పటివరకు న్యాయవాదులుగా ఉన్న న్యాపతి విజయ్, హరినాథ్ నూనేపల్లి, సుమతి జగడం, కిరణ్మయి మండవ ఇకమీదట ఏపీ హైకోర్టులో అడిషనల్ జడ్జిలుగా వ్యవహరిస్తారు. ఇక, కర్ణాటక హైకోర్టు నుంచి న్యాయమూర్తి జి.నరేందర్ ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేశారు. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ ని



గుజరాత్ హైకోర్టుకు, అడిషనల్ జడ్జి దుప్పల వెంకటరమణను మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేశారు. తెలంగాణ హైకోర్టు నుంచి మున్నూరి లక్ష్మణ్ ను రాజస్థాన్ హైకోర్టుకు, జి.అనుపమ్ చక్రవర్తిని పాట్నా హైకోర్టుకు

6లో ▶

## పుణ్యానికి
# తెలంగాణ రాలేదు



**- కాంగ్రెస్ నిప్పులు చెరిగిన కేసీఆర్**
**- జడ్చర్ల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**
**- పాలమూరు గోస చూడలేక పాట రాశా**
**- ఈ జిల్లా ఎప్పటికీ నా గుండెల్లోనే**

మహబూబ్‌నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాక ముందు జిల్లాల్లో పర్యటిస్తే పరిస్థితి దారుణంగా ఉండేదని, కన్నీళ్లు వచ్చేవన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సలహాతో మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసి విజయం సాధించానన్నారు. పాలమూరు దరిద్రం పోవాలంటే ఇక్కడినుంచే పోటీ చేయాలని ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తారని జయశంకర్ సారు చెప్పారు. తన విజయవానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో సహకారం అందించారని గుర్తుచేసుకున్నారు. మహబూబ్ నగర్ ఎంపీగా ఉంటూనే తెలంగాణ రాష్ట్రం సాధించానని గుర్తుచేసుకున్నారు. జడ్చర్లలో బుధవారం ఏర్పాటు చేసిన

6లో ▶

## నారా భువనేశ్వరి, లోకేష్ కీలక నిర్ణయాలు

**- వచ్చే వారం నుంచే అమలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఇన్నాళ్లూ పార్టీని నడిపించిన చంద్రబాబు లేని లోటు క్షేత్రస్థాయిలో క్యాడర్ పై పడుతోంది. దీన్ని అధిగమించేందుకు ఆయన కుమారుడు నారా లోకేష్, భార్య నారా భువనేశ్వరి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిని వచ్చే వారం నుంచి అమల్లో పెట్టేందుకు

6లో ▶

# మహిళా శిశు సంక్షేమశాఖపై సమీక్ష

**- ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు - అధికారులకు జగన్ ఆదేశాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సత్వరం అందుతున్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖపై సీఎం జగన్ బుధవారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి మెరుగైన వైద్యం అందించేలా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనే ప్రభుత్వ ధ్యేయమని సీఎం జగన్ గుర్తు చేశారు. ఆరోగ్య సురక్ష క్యాంపులతో రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని ప్రత్యేకంగా గుర్తించి వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జారోగ్య సమస్యలకు ఆరోగ్య సురక్ష క్యాంపులు అండగా నిలుస్తున్నాయని సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు. సురక్ష క్యాంపుల్లో రక్తహీనత,

6లో ▶

# దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు

## - కానీ వచ్చేది కాంగ్రెస్ సర్కార్

**- కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ కేసు పెట్టలేదు, ఎందుకు? - బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే**
**- ఈ రెండు పార్టీల వెంటే ఎంఐఎం - 'మేడారం' జాతీయ పండగ అన్న రాహుల్**

**ములుగు (ప్రశ్న న్యూస్)** దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలనీ, వారిని ఓడించాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన బుధవారం తెలంగాణ ఎన్నికల కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఆ మూడు పార్టీలు కలిసి ఉన్నాయన్న ఆరోపణను పునరుద్ఘాటిస్తూ, దేశవ్యాప్తంగా బీజేపీతో కాంగ్రెస్ సైద్ధాంతిక యుద్ధం చేస్తోందన్నారు. బీజేపీతో కాంగ్రెస్ ఎప్పటికీ రాజీపడదనీ, వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ విజయభేరి యాత్రను ప్రారంభించిన అనంతరం ములుగులో తన సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో కలిసి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన



ప్రసంగించారు. తెలంగాణలో పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్యే ఉందనీ, రాష్ట్రంలో బీజేపీ ఇప్పటికే ఓటమిని చవిచూస్తోందని, ఆ విషయం తనకు తెలుసునని పేర్కొన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుంటోందనీ, ఆ పార్టీలు కలిపి పనిచేస్తున్నాయనీ, వారి వెంట ఎంఐఎం కూడా ఉందని ఆరోపించారు. పార్లమెంటులో అవసరమైనప్పుడల్లా బీఆర్ఎస్ బీజేపీకి మద్దతు ఇచ్చిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీబీఐ, ఈడీ, ఐటీ విచారణ జరగకపోవడమే బీఆర్ఎస్, బీజేపీల బంధానికి నిదర్శనమన్నారు. "ప్రతిపక్ష నేతలందరిపైనా కేసులు ఉన్నాయి. నాపై 24 కేసులు ఉన్నాయి. నన్ను ఇంటి నుంచి గెంటివేసి, నా పార్లమెంటు సభ్యత్వాన్ని లాక్కున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పై బీజేపీ విరుచుకుపడుతోంది. మా నేతలపై కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ సిద్ధాంత ఆధారిత పార్టీ అని వారికి తెలుసు. బీజేపీతో తాము ఎప్పటికీ రాజీపడలేమని" ఆయన అన్నారు. గత నెలలో పార్టీ ప్రకటించిన ఆరు హామీలను రాహుల్ గాంధీ మరోసారి గుర్తుచేస్తూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పోడు భూములు, అసైన్డ్ భూములపై హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి

6లో ▶

## పొత్తు పొడిచేనా.?

**- పవన్ కళ్యాణ్‌తో కిషన్ రెడ్డి భేటీ**
**- అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు కోరిన కిషన్ రెడ్డి**
**- పార్టీలో చర్చించి నిర్ణయం చెబుతామన్న పవన్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్దీ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త పొత్తులు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీతో కమ్యూనిస్టు నేతలు పొత్తు చర్చలు జరుపుతుండగా తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ భేటీ అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ మద్దతు కోరినట్లు తెలిసింది. దీనికి స్పందించిన పవన్ పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఎన్నికల్లో పోటీపై పార్టీ నేతల అభిప్రాయాలను పవన్‌కు వివరించారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయకుంటే క్యాడర్ బలహీనపడే అవకాశం ఉందని పవన్ దృష్టికి తెలంగాణ జనసేన తీసుకెళ్లింది. నేతల అభిప్రాయాలను విన్న పవన్ సరైన నిర్ణయం తీసుకోవడానికి ఒకటిరెండు రోజుల సమయం

6లో ▶

## రాజధాని ఇష్యూతోనే ఎన్నికలకు వెళ్లే వ్యూహమా.?

**- విశాఖ రాజధాని వాయిదాల వెనుక ఉన్న ప్లాన్ అదేనా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని విషయంలో వ్యూహం మార్చారు. దసరాకు విశాఖకు రావడం లేదని ఇన్ఫోసిస్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో చెప్పారు. డిసెంబర్ కల్లా వస్తానన్నారు. నిజానికి విశాఖ జగన్ పాలన విషయంపై నాలుగేళ్లుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. మూడు రాజధానుల బిల్లు పెట్టినప్పటి నుండి సీఎం జగన్ ఎప్పుడైనా విశాఖ రావొచ్చని వైసీపీ నేతలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. మార్చి పోతే సెప్టెంబర్ అన్నట్లు ఈ దసరా కాకపోతే వచ్చే సంక్రాంతికి అని చెబుతూ వచ్చారు. అయితే ఏదీ నిజం కాలేదు. ఈ దసరాకు ఆయన మారడం ఖచ్చితం అనుకున్నారు. ఎందుకంటే రుషికొండపై ముచ్చటపడి కట్టించుకున్న క్యాంప్ ఆఫీస్ దాదాపుగా పూర్తయింది. ఎన్నికలకు ఇంకా ఎంతో కాలం సమయం లేదు. అందుకే క్యాంప్ ఆఫీస్ విశాఖకు తరలిస్తారని అనుకున్నారు.

6లో ▶

## షర్మిల పార్టీకి దరఖాస్తులు కరవు

**- ఆసక్తి చూపని నేతలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్‌లో విలీన ప్రక్రియ తేలిపోవడతో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. పోటీ చేయడానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆహ్వానించారు. దరఖాస్తు కోసం ఒక్క రూపాయి కూడా ఫీజుగా నిర్ణయించలేదు. కానీ దరఖాస్తు చేసుకునేవారు పెద్దగా కనిపించడం లేదు. పట్టుమని యాభై స్థానాలకు కూడా

6లో ▶

## బీజేపీలో కేసీఆర్‌పై పోటీ చేసేది ఎవరు.?

**- విజయశాంతి డిమాండ్ లాంటి విజ్ఞప్తులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బిజేపీ తొలి జాబితా విడుదల కావడానికి రంగం సిద్ధమైన సమయంలో విజయశాంతి కొత్త ప్రతి పాదనలను తెర ముందుకు తీసుకు వచ్చారు. విజయశాంతి పేరు పెద్ద ప్రచారంలోకి రావడం లేదు. ఏ నియోజకవర్గంలో పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. అయితే కేసీఆర్ పై పోటీకి తన పేరు పరిశీలించాలని ఆమె సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి

6లో ▶

# సీఫెల్ కాలనీలో ఘనంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు





యోగా నిలయాన్ని నిర్వహిస్తున్న కాచిరాజు శ్రీలక్ష్మి యోగాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసారు. యోగా నిలయంలో ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ, దాండియా, గర్బ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో సీఫెల్ కాలనీ, పరిసర కాలనీ నివాసులు పెద్ద ఎత్తున పాల్గొంటారు.

మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) గత వారం మొదలైన బతుకమ్మ సంబరాలు సీఫెల్ కాలనీలో నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా తెలంగాణా సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పే విధంగా కాచిరాజు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న యోగా నిలయ నందు బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు సుభాష్ ముఖ్య అతిధిగా జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీలో గల మహిళలు బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మను ఆడారు. గత 12 సంవత్సరాలుగా

# 19న మంథని కి రాహుల్ గాంధీ



మంథని( ప్రశ్న న్యూస్ ) బస్సు యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మొట్ట మొదటి సారిగా ఈ నెల 19 న మంథని కి రానున్నారు. ఈ నెల 18న ములుగులో ప్రారంభమయ్యే బస్సు యాత్ర రామప్ప దేవాలయము దర్శనం అనంతరం వరంగల్,భూపాల పల్లి మీదు గా మంథని కి వస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# కాంగ్రెస్ విజయభేరి యాత్ర

## రాహుల్ గాంధీ రాక




మంథని (ప్రశ్న న్యూస్) యాత్రలో భాగంగా విజయ భేరి కార్య క్రమం లో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు మంథని పాత పెట్రోల్ బంక్ వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. శనివారంఉదయం 8 గంటలకి రాహుల్ గాంధీ మంథని పెట్రోల్ బంకు వస్తున్నందున ఘనంగా స్వాగతం పలికేందుకు మంథని మండలం, మున్సిపల్ కాంగ్రెస్ అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అన్ని అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఆయిలి ప్రసాద్కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు పోలు శివ కాంగ్రెస్ పార్టీ మంథని టౌన్ అధ్యక్షులు బూడిద శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంథని మండలం తెలిపారు.

# శిల్పారామంలో అలరించిన భర్త నటి నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామం లో నిర్వహిస్తున్న అల్ ఇండియా శారీ మేళ, దసరా ఉత్సవాలు సందడి సందడిగా సాగుతుంది. శిల్పారామం మహిళా సిబ్బందితో పటు సందర్శకులు దాండియా ఆటలో పాల్గొని సందడి చేశారు. బుధవారం బాంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పాత్రికేయులు ఎడిటర్లు శిల్పారామానికి విచ్చేసి మన సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకున్నారు. దసరా పండగ గురించి తెలుసుకున్నారు.

మన సంస్కృతికి ముగ్ధులు అయ్యారు. గురువు సాయి కృష్ణ, తాడేపల్లి శిష్య బృందం కూచిపూడి నృత్యం తో ప్రదర్శించిన దేవి స్తుతి వైభవం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. కథక్ నృత్య ప్రదర్శనలో ఆర్తి శంకర్, శిష్య బృందం గణేష్ వందన, తీన్తాల్, తరణ,దుర్గ, శ్రీ రామ మొదలైన అంశాలను ప్రదర్శించి చుపరులను మెప్పించారు.

# ఎన్నికల వేళ అభివృద్ధి శిలాఫలకాలు ఏర్పాటు అంతా బూటకం

- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి
- ఓట్ల కోసం మళ్ళీ కొత్త నాటకం ఆడుతున్న అరికెపుడి గాంధీ
- శిలాపలకాల ఏర్పాటు తో మాకు ఎటువంటి సంబంధం లేదని బుకఇస్తున్న జిహెచ్ఎంసి అధికారులు
- శిలాఫలకాల మీద జిహెచ్ఎంసి అధికారుల ప్రజాప్రతినిధుల పేర్లు ఎందుకు ముద్రిస్తున్నట్టు
- 5 సంవత్సరాలలో ఎమ్మెల్యే సిడిపి ఫండ్స్ తో 28 కోట్ల అభివృద్ధి చేశానని చెప్పడం అంతా అసత్యం
- సిడిపి ఫండ్స్ తో చేసిన అభివృద్ధి పనూలు కేవలం కోటి రూపాయులు మాత్రమే
- అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తా ఎమ్మెల్యే మీరూ చర్చకు సిద్ధమా



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి నియోజికవర్గం లో క్రితం ఎన్నికల సమయంలో పెట్టిన శిలాపలకాలే పనులు చేయక వదిలేశారు. తిరిగి ఇప్పుడు ఎన్నికల వేళ హడావుడిగా శేరిలింగంపల్లి లో సుమారు రూ 300-400 కోట్లతో 100 కు పైగా శిలాపలకాలు ఏర్పాటు చేశారు,వీటికి నిధులు లేవు,కొన్ని పనులకు సాంక్షన్ లేవు, పని చేయటానికి కాంట్రాక్టర్లు సిద్ధంగాలేరు. ఇంతకు ముందు చేసిన పనులకు బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు సమ్మెలో కొనసాగుతున్నారు. గత 5 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి ఎన్నికల ముందు హడావుడిగా శిలాపలకాలు పెట్టి అభివృద్ధి చేస్తాను ఓట్లు వేయండి అని ప్రజలను మభ్యపెడుతున్నారు. రూ 28 కోట్ల తొ సిడిపి ఫండ్స్ ద్వారా అభివృద్ధి చేశానని ప్రచారం చేసుకుంటున్నారు. 5 సంవత్సరాలలో కేవలం సిడిపి ఫండ్స్ ద్వారా పూర్తి చేసిన పనులు కేవలం కోటి రూపాయలు మాత్రమే. ఆధారాలతో సహా నిరూపిస్తా చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే కు మీడియా ద్వారా ప్రశ్నించారు. అభివృద్ధి పనుల శిలాపలకాల ఏర్పాటు జిహెచ్ఎంసి కి సంబంధం లేదని అధికారులు చెబుతున్నారు. అలాంటి అప్పుడు శిలాఫలకాలపై అధికారుల పేర్లు ప్రజాప్రతినిధుల పేర్లు ఎందుకు నమోదు చేస్తున్నారని అన్నారు. ఇది కేవలం ఎమ్మెల్యే సూచన మేరకు శిలాపలకాలను జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన శిలాపలకాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 5 సంవత్సరాలలో 2018 నుండి 2023 వరకు ఎమ్మెల్యే సిడిపి ఫండ్స్ ద్వారా చేసిన పనులు మొత్తం 69 కాగా నిధులు మంజూరైనా పనులు 19 మాత్రమే పూర్తి చేసిన పనులు 14 దీనిలో నిధులు విడుదల కానీ పనులు 36 అని విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ త్రినాధ్,రంగా రెడ్డి జిల్లా ఎగ్జిసిటివ్ చందర్ రావు, మైనారిటీ జనరల్ సెక్రెటరీ గౌస్,చందానగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, జనార్దన్ మూర్తి,అనంత రెడ్డి,కృష్ణ దాస్,విజయ్, మాజీ వార్డ్ మెంబెర్ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభాస్థలి పరిశీలన



మంథన( ప్రశ్న న్యూస్ )అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా నవంబర్ 07న మంథనిలో నిర్వహించనున్న సీఎం కేసిఆర్ బహిరంగ సభ సభా స్థలిని మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టమధూకర్ పరిశీలించారు. బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని కొత్త పెట్రోల్బంక్ సమీపంలో మంథని గోదావరిఖని ప్రధాన రహదారి పక్కన బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు స్థలాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన నాయకులకు సూచించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులపై కఠిన చర్యలు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రుల్లోని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలు జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో నిరంతరం పర్యవేక్షణ, నిఘా పెంచి ఫాం ఎఫ్ ఆడిట్ జరిపించాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే గర్భిణిల వివరాలను ఖచ్చితంగా ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఈ రికార్డులను జిల్లా వైద్యాధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. కొత్త స్కానింగ్ సెంటర్లకు అనుమతి ఇచ్చే ముందు సంబంధిత ప్రమాణాలను పూర్తిగా తనిఖి చేసి జిల్లా కమిటి దృష్టికి తేవాలని, అదే విధంగా పాత ఆసుపత్రుల లైసెన్సులను రెన్యువల్ చేసే క్రమంలో వారు చట్ట రిత్యా చట్టానికి అనుగుణంగా ఆసుపత్రి నడుపుతున్న ఎడల మాత్రమే అనుమతులు మంజూరు చేయాలని, గడిచిన కాలంలో వారి ప్రవర్తనను బట్టి రెన్యువల్స్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా జడ్జి జి. నీలిమ మాట్లాడుతూ ప్రభుత్వ పరిధిలో ఉన్న స్కానింగ్ సెంటర్లు పకడ్బందీగా నిర్వహించినట్లయితే ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్కానింగ్ లు వాటంతట అవే తగ్గిపోతాయని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్కానింగ్ సౌకర్యాలను మరింత మెరుగు పరిచి గర్భిణిలు అందరూ ప్రభుత్వ స్కానింగ్ సేన్తర్లోనే స్కానింగ్ చేయించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణిలకు మర్యాద, స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుతున్న సేవలను తెలంగాణ డయాగ్నోస్టిక్స్, రేడియాలజీ, మేమోగ్రఫీ మొదలగు ఉచిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో, జిల్లాలోని కోర్టుల ఆవరణలో హెల్త్ క్యాంపులు నిర్వహించినట్లయితే అధికారుల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలపై అవగాహన కలిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యం, పరిశుభ్రత మెరుగు పరుచుకోవాలని మరియు గ్రామాలలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. శ్రీధర్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు,జగిత్యాల, కొరుట్ల, మెట్ పల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీలు, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషన్ ఆదేశాలనుసారం విధులు నిర్వహించాలి

## కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. కలెక్టరేట్ సమావేశంలో అదనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల జగిత్యాల ధర్మపురి నియోజకవర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. విజిల్, సువిధ వంటి యాపులపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ శిబిరాలు, అవసరమైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని, పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనంలో సమకూర్చాలన్నారు. మోడల్ కోడ్ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని,ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారుల ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై రూపొందించిన స్టిక్కర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

# అంబరాన్ని అంటుతున్న..దసరా సంబరాలు..!

- దసరా వేడుకల్లో అలరిస్తున్న కోలాట నృత్యాలు
- వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు..







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) హిందూ ప్రజల ప్రధాన పండగల్లో దసరా ఒకటి. మండల వ్యాప్తంగా దసరాను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. దసరా ఉత్సవాలు అనేవి తొమ్మిదిరోజుల ముందుగానే ప్రారంభమవుతాయి. వాటినే శరన్నవరాత్రులు అంటారు. అమ్మవారు నవరాత్రులు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తుంటారు. దశమిరోజున దసరా పండగ జరుపుకుంటారు. ఆ రోజుతో అమ్మవారి ఉత్సవాలు ముగుస్తాయి. అయితే నవరాత్రి అనే పదంలో నవశబ్ధం అనేది తొమ్మిది సంఖ్యను సూచిస్తుంది.

పండగను తొమ్మిది రాత్రులు. తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకుంటారు. దీనిలో భాగంగా భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని జూలూరుపాడు పంచాయతీ పరిధిలో రామాలయం వద్ద దసరా సంబరాలు అంబరాన్నాంటాయి. జూలూరుపాడు గ్రామానికి చెందిన 25 మంది యువకులు అమ్మవారి మాల ధరించి దీక్షలో పాల్గొని పూజలు జరిపించడంతో చూడముచ్చటగా వుంది అమ్మవారికి రంగు రంగుల పుష్పాలతో అలంకరించిన మండపంలో అమ్మవారి విగ్రహం ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తూ భక్తులతో నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు చిన్నారులు కోలాట నృత్యాలతో దసరా వేడుకల్లో అలరిస్తున్నారు చిన్నారుల దాండియా ఆటలు చూడడానికి రెండు కళ్ళు చాలడం లేదు కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. 340 దీపోత్సవాలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఇక తొమ్మిది రోజుల పాటు జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలలో ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు జూలూరుపాడు మండల కేంద్రంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాలు చూసేందుకు రెండు కళ్ళు చాలడం లేదని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారి తల్లి నీ బంగారు భవిష్యత్తుకు నా భరోసా

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) జనరల్ బాడీ సమావేశంలో పశు సంవర్ధక, సినిమాటోగ్రాఫి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తారక మంత్రం పనిచేసిందని చెప్పకనే చెప్పుతున్నాయి కొన్ని సన్నివేశాలు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ భారాస అభ్యర్థి లాస్య నందిత మంత్రి ఇచ్చిన బూస్ట్ తో ప్రచారంలో దూకుడు పెంచారు. నిన్న బుధవారం ఉదయం 9 గంటలు బోర్డు పరిధిలో ఉన్న ఎస్సి రిజర్వ్‌డ్ వార్డ్ లో ఎన్నిక నగర మోగించారు. ఇంటింటికి తిరుగుతూ సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ అలాగే మేనిఫెస్టోలో ఉన్నా పథకాలు ప్రజలకు మరింత చేయూత నీచ్చేలా ఉన్నాయని ఓటర్లకు వివరించారు గులాబీ నేతలు.

రిసాల బజార్ వేదికగా మొదలైన ప్రచారం దర్జీ బస్తీ, జెండా బస్తీ, పెన్షన్ పూర, యాదవ్ బస్తీలు తిరుగుతూ.. ముఖ్యంగా వయో వృద్ధులను కలిసి అవ్వా, అయ్యా అంటూ పలకరిస్తూ,"దివంగత నేత సాయన్న కూతుర్ని" అంటు మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని దీవెనలు తీసుకున్నారు. బస్తీల ప్రచార నేపథ్యంలో ఓటర్లను ఆకర్శించే అనేక చిత్రాలు "ప్రశ్న న్యూస్" కంటపడ్డాయి. లాండ్రి షాప్లో ఐరెన్ చేస్తూ మైనం పెంచుకున్న అభ్యర్థి, యువతను అక్కున చేర్చుకుని నీకు తోడుగా ఈ అక్క ఉండంటూ ధైర్యాన్ని పంచుతూ, మైనారిటీ మత పెద్దల ఆశీర్వాదం. సెంచురి కొట్టిన అవ్వతో ఆనందంగా గడపడం, అరుగు పై కూర్చున్న మహిళలను అమ్మ అక్క అంటు పలకరిస్తూ మీ అమూల్యమైన ఓటు నాకే అంటు అభ్యర్థించారు. చివరగా ప్రచారం ముగించుకునే సమయంలో "చిన్నారి తల్లి నీ బంగారు భవిష్యత్తు"కు భరోసా నేను అంటు.. ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నాను. ఈ ప్రచారం లో మంత్రి తలసాని సూచనల మేరకు బేవెరెజెస్కార్పొరేషన్ చైర్మన్ బోర్డు మాజీ సభ్యులు లోక్ నాథ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గజ్జెల నగేష్ ఉద్యమకారుడే కాదు..2014 శాసన సభకు పోటీ చేసిన అనుభవం ఉండడం ప్రజలతో ఏవిదంగా మాట్లాడాలి, ఎలా ఆకట్టు కోవలో తెలిసిన ఘనుడు, అలాగే మంచి వక్త ఆయన అనుభవలే అభ్యర్థి గెలుపు కలిసోచ్చేఅంశాలు. కానీ ప్రచార సమయంలో అభ్యర్థితో గజ్జెల నగేష్, లోక్ నాథ్, జెఎంఆర్, వేణుగోపాల్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు మురళి యాదవ్ చివరి వరకు ఉంటే మిగతా నాయకులు ప్రచారంకు గంటన్నర ముందే జారుకోవడం చర్చకు దారి తీసింది.

### ప్రచారంలో "అనుకోని సంఘటన..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు లోక్ నాథ్ స్వయానా ఆయన అత్త మరణించారన్నా వార్త భారాస నేతలను తీవ్రంగా కలిచివేసింది. ప్రచారం ముగించుకొని నేతలు లోక్ నాథ్ నివాసంకు చేరుకొని



పెద్దమనిషికి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బేవెరెజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్, బోయినపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు లోక్ నాథ్, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ లు కదీర్ వల్లి,టీ యన్ శ్రీనివాస్, ఏనిమిడో వార్డ్ అధ్యక్షులు మురళి యాదవ్,పింజర్ల మురళి, బిఆరెఎస్ సీనియర్మహిళా నేత నివేదిత తదితరులు పాలొగొన్నరరు.

# విద్యుత్ డిజిటల్ చలింపులపై అపోహాలు వద్దు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) విద్యుత్ వినియోదారో డిజిటల్ చెల్లింపులపై ఎలాంటి అపోహాలు పడవద్దు అని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం పేర్కొంది. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ విధానాల్లో మీ విద్యుత్ బిల్లులు చెల్లించినట్లయితే మీ విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా డిజిటల్ ద్వారా బిల్లు చెల్లించగానే అప్డేట్ అవుతుందని దీనిపై ఎలాంటి అపోహాలు అవసరం లేదని అన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి మెరుగైన విద్యుత్ పొందటానికి సంస్థకు సహకరించాలని కోరారు.

# ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర

**22,71,446 రూపాయల నగదు సీజ్**

**12,26,577 రూపాయల మద్యం సీజ్**

**ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు,**

**సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**సమస్యాత్మకమైన గ్రామాల్లో తరచూ సందర్శించి నిఘా ఉంచాలి.**

**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) రాబోయే శాసనసభ ఎలక్షన్స్ కు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి అధికారులు తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన గ్రామాల్లో తరచూ సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. రోజు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించి నగదు, గోల్డ్, ఇతర వస్తువులను సీజ్ చేసి జిల్లా ఎన్నికల కమిటీకి అప్పగించాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహకులపై, గుడుంబా తయారీ దాడులపై డైనమిక్ తనిఖీలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిని బైండోవర్ చేయాలని, గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా బ్లూ కోల్ట్ సిబ్బంది,అధికారులు తరచు పర్యటిస్తూ విసిబుల్ పోలిసింగ్ అమలు చేయాలని అన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు రూ. 22,71,446 రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని, అదేవిధంగా 12,26,577 రూపాయల విలువ గల 2564 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. చెక్ పోస్టు ల దగ్గర, ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం, క్యాష్ , లిక్కర్ ,ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించాల్సిన విధివిధానాల పై తగు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ర్యాలీలు, మీటింగ్ లకు ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు పై పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయం కావున వీఐపీలు ఎక్కువగా జిల్లాకు వస్తారు బందోబస్తుకు సంబందించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు.

ఎలక్షన్ కి సంబంధించి నమోదు చేసే కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన అవగాహనతో కేసులను నమోదు చేయాలని సూచించారు.

ప్రచార వాహనాలకు, ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. లాంగ్ పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యూ త్వరగ సర్వ్ చేయాలనీ జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలోఅడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీంరావ్, డిఎస్పీలు రవీంద్ర కుమార్ వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, సురేష్ డివి రంగారెడ్డి ,ఎస్ బి, సీసీఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# గిరిజనులను అణిచివేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### -బిజెపి నేత రామచంద్రనాయక్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో లంబాడి, బంజారా గిరిజన తెగలకు చెందిన అమాయక ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఉక్కు పాదంతో అణిచివేసిందని మేడ్చల్ జిల్లా రూరల్ గిరిజన మోర్చా బిజెపి అధ్యక్షుడు రామచంద్రనాయక్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. తరతరాల నుండి పోడు భూములను సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న మా బంజారా ప్రజలనుండి భూములను గుంజుకుని వారికి తీరని అన్యాయం చేశారని, గర్భిణీలు అనే కనికరం లేకుండా జైల్లో పెట్టించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యువతి యువకులకు, విద్యావంతులకు ఉద్యోగాలు రాక వారి బతుకులు బుగ్గి పాలు చేసి కనీసం సబ్ ప్లాన్ నిధులు కూడా ఇవ్వకుండా దారి మళ్ళించి తీరని అన్యాయం చేశారని, 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం మా బంజారాలకు రావాల్సిన రిజర్వేషన్ 2015, 16 సంవత్సరంలో 12 శాతం రిజర్వేషన్లో పెంచవలసింది పోయి మతపరమైనటువంటి ముస్లిం మైనార్టీ గిరిజన రిజర్వేషన్ చెల్లుబాటు కాదని తెలిసి కూడా కేంద్రంపై నెట్టివేసి బద్నాం చేస్తూ కాలయాపన చేస్తూ తెలంగాణ మునుగోడు ఉప ఎన్నికలలో 12 శాతం పెంచవలసింది పోయి కేవలం 10 శాతాన్ని పరిమితం చేస్తూ కనీసం ఆ 10 శాతం అమలు చేయకుండా తీరని అన్యాయం చేశారని రామచంద్రనాయక్ ఆరోపించారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో పేదవాడికి 10 రేషన్ కార్డులు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తానని వాగ్దానాలు చేస్తున్నారని, రేషన్ కార్డు ఇవ్వలేని వారు సన్న బియ్యం ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలను పేద ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈసారి తెలంగాణలో ఉన్న నాలుగు లక్షల జనాభా గల గిరిజనులు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఆ ప్రాంతంలో లంబాడి బంజారా ప్రజలు ఎక్కువగా ఉన్నారని వారి ఓట్లు దండుకోవడానికి గిరిజన బంధు ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అమాయక గిరిజన ప్రజలను మాయమాటలతో అన్ని రకాలుగా మోసం చేసిన ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.

# మహిళల ఓట్ల కోసమే పట్టుచీరల గాలం

### నీచ రాజకీయాలకు తెగబడ్డ బీఆర్ఎస్ పార్టీ

### పట్టు చీరలు తీసుకోండి బిజెపికి ఓటేయండి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) మహిళా ఓటర్లను ప్రలోభపెట్టి ఓట్లు దండుకునేందుకే బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు 2 లారీల పట్టుచీరెల లోడ్‌ను ప్రగతినగర్‌కు దిగుమతి చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ పంచవటి అపార్ట్మెంట్లో అధికారిక గోడౌన్ కాకున్నా రెండు లారీల చీరలు తీసుకురావడంలో అధికార ప్రగతినగర్ పార్టీ నాయకుల హస్తం ఉందని, మరికొద్ది రోజుల్లో తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ సందర్భంగా ఓటర్లకు పంచి, ప్రలోభ పెట్టి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని, పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఓటర్లని మభ్యపెట్టడానికి చీరలు తెప్పించిన అధికార పార్టీ నేత, సహకరించిన పంచవటి అపార్ట్మెంట్ సభ్యులు, వ్యాపారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి : బండారి లక్ష్మారెడ్డి

### జోరుగా సాగుతున్న ప్రచార పర్వం,

### బీఆర్ఎస్ కు ప్రజల బ్రహ్మరథం

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానంటు ప్రజల్లోకి వెళ్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ హబ్సిగూడ డివిజన్ లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కోరారు. బస్తీ మహిళలు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కుంకుమతో విజయ తిలకం దిద్ది హారతిలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు, వృద్ధులకు, మహిళలకు, యువతి, యువకులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా విడతల వారీగా డివిజన్ కు సుమారుగా 2717 ఇళ్ల పంపిణీ లబ్ధిదారులకు ఇప్పటికే అందాయని గుర్తు చేశారు. బస్తీ దావాఖనలో ఉచిత మందులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా పించన్ ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా అస్త్రాలుగా ముందుకు వెళ్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్, న్యూట్రిషన్ కిట్ లాంటి పథకాలు అందుతున్నాయని



అన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు బృందాలుగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటిలోని వారినందరిని పలుకరిస్తూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచుతూ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్. బి. వి. చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, స్వామి, ఏకాంతరావు, బిళ్ళ కంటి చిన్న, గణేష్ నేత, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, స్థానిక యువకులు, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్

## అందుకున్న బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో దేవి నవరాత్రులలో భాగంగా బుదవారం నాడు అమ్మ వారిని మహలక్ష్మీగా అలంకరించి ఘనంగా పూజించారు.

నవరాత్రులలో భాగంగా తోమ్మిది రోజుల పాటు అమ్మవారి అవతారాలలో అలంకరించి శాస్త్రక్తంగా ఘనంగా ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్ని ఆలయ పూజారి అనిల్ ఆద్వర్యంలో ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక విశేష పూజాధికాలను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు వైభవోపేతంగా జరుగుచున్న ఈ ఉత్సవాలలో కార్యాలయ సిబ్బంది శాంత్ కుమార్, రవికుమార్, ఆలయ దర్మకర్త హరిక్రిష్ణ (చిన్న) తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నవరాత్రుల కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్ర´మాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని తీర్థ ప్రసాధాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

## సామాన్యుని కి ఓటే వజ్రాయుధం



ధర్పల్లి(ప్రశ్ననూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో ధర్పల్లి సిరికొండ ఇందల్వాయి మండలాలకు చెందిన బిఎల్ఓ లకు ఓటు పై అవగాహన కల్పించాలని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి ఓటు ఎలా వేయాలో తెలియని వారికి అవగాహన కల్పించాలని సూచించారు 80 ఏళ్ల పైబడిన వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేకంగా వారి వద్దకు వెళ్లి వారికి ఓటు ఎలా వేయాలో తెలుపాలని కోరారు ఓటు శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సిరికొండ ఇందల్వాయి మండలాలకు చెందిన ఎమ్మార్వోలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి కుంకుమార్చన చేసిన ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్ననూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో నెహ్రూ విగ్రహం వద్ద గురడి రెడ్డి సంఘం వారు పెద్దమ్మ తల్లిని ప్రతిష్టించి మూడు సంవత్సరాల నుండి పూజలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా దర్పల్లీ ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా కుంకుమార్చన జరిగింది అలాగే రాత్రి అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం ఉంటుంది కాబట్టి భక్తులు, మహిళా భక్తులు 20 మంది వరకు హారతులు పట్టుకొని రావాలని అమ్మవారిని అనుగ్రహించుకోవాలి అమ్మవారి పూజ అందరూ ఐక్యంగా ఉండి నిర్వహించడం మూలంగా మన అందరికీ మన కుటుంబ సభ్యులకు మంచి శుభాలు జరుగుతాయని ఆమె అన్నారు. గురువారము ఇక్కడ అన్నదాన కార్యక్రమం ఉంటుంది అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట లోని స్నేహ డిగ్రీ కళాశాలలో స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్నేహ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన విద్యార్థినిలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామాయంపేట తాసిల్దార్ రజనీకుమారి పాల్గొన్నారు. స్నేహ డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడారు.

## నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేను

**రాంచి :** అత్తవారింట్లో తాను ఉండలేనని, భర్త వేధింపులు భరించలేకపోతున్నానని ఓ కుమార్తె తన తల్లిదండ్రులకు చెప్పింది. నిత్యం వేధించే భర్తతో తాను కాపురం చేయలేనని మొర పెట్టుకుంది. కానీ తల్లిదండ్రులు ఆమెకు నచ్చజెప్పారు. కాపురం అన్న తర్వాత చిన్నచిన్న గొడవలు ఉంటాయని, కొన్నాళ్లు సర్దుకుపోతే సమస్యలు అవే తీరిపోతాయని సముదాయించారు. కానీ అదే అలుసుగా తీసుకున్న భర్త తన తీరు మార్చుకోక పోగా ఆమెను ఇంకా ఎక్కువగా వేధించడం మొదలుపెట్టాడు. కుమార్తె ద్వారా విషయం తెలుసుకున్న ఆ తండ్రి మనసు విరిగిపోయింది. వేధించే భర్తతో కాపురం చేయించడం కంటే తన కుమార్తెకు విడాకులు ఇప్పించడమే మేలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవుగా తన బిడ్డ మెట్టినింటికి బంధుమిత్రులతో వెళ్లాడు. ఆమెను మేళతాళాల నడుమ బాణసంచా కాల్చుతూ ఊరేగింపుగా పుట్టింటికి తీసుకొచ్చాడు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నగరంలో ఈ వింత ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 15న జరిగిన ఈ ఊరేగింపునకు సంబంధించిన వీడియోను ఆ తండ్రి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్ అయ్యింది. వివరాల్లోకి వెళ్తే.. రాంచి సిటీకి చెందిన నివసించే ప్రేమ్ గుప్తా అనే వ్యక్తి 2022 ఏప్రిల్‌లో తన కుమార్తె సాక్షి గుప్తాను సచిన్ కుమార్ అనే వ్యక్తికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపించాడు. అయితే ఆ తర్వాత కొన్ని రోజులకే సచిన్ నుంచి తన కుమార్తెకు వేధింపులు షూరూ అయ్యాయి. అంతేగాక సచిన్‌కు అంతకు ముందే మరో వివాహం అయినట్లు తెలిసింది. అయినప్పటికీ తల్లిదండ్రుల సూచనతో సాక్షి గుప్తా అతడితో కాపురం చేస్తున్నది. కానీ, వేధింపులు ఎక్కువ అయ్యేసరికి సచిన్‌తో కలసి ఉండటం సాధ్యం కాదని నిర్ణయించుకుంది. అదే విషయం తల్లిదండ్రులకు చెప్పింది. సాక్షి గుప్తా నిర్ణయాన్ని ఆమె తండ్రి, ఆమె కుటుంబ సభ్యులు స్వాగతించారు. ఆమెను ఇంటికి తీసుకొచ్చేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. మేళతాళాల నడుమ టపాసులు కాలుస్తూ ఆమెను పుట్టింటికి తీసుకొచ్చారు. కుమార్తెలు ఎంతో విలువైన వారని, అత్తింట్లో వారికి ఇబ్బందులు ఎదురైతే పుట్టింటి వారు అండగా ఉండాలని, గౌరవంగా చూసుకోవాలని ప్రేమ్ గుప్తా సూచించారు. మరోవైపు సచిన్‌తో విడాకుల కోసం న్యాయస్థానంలో కేసు వేశారు.

## ఇజ్రాయిల్ లో దారుణం...

**న్యూఢిల్లీ :** ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పాలస్తీనా గజగజ వణికిపోతోంది. గాజా నగరం బాంబుల మోతతో దద్దరిల్లుతోంది. ఇజ్రాయెల్ జరుపుతున్న ముప్పేట దాడిలో గాజా స్ట్రిప్ వణికిపోతోంది. మంగళవారం సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక దాడిలో 500 మంది పాలస్తీనియన్లు మరణించారు. పలువురు గాయపడ్డారు. పాలస్తీనా అథారిటీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సులు, ఇతర వాహనాల్లో మరో ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. గాజా నగరం శవాలదిబ్బగా మారిపోతోంది. నగరం లోని మార్చురీలు నిండిపోయాయి. హమాస్‌ను తుదముట్టించే వరకు దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా ఆస్పత్రిలో పేలిన ఘటనలో 500 మందికిపై మృత్యువాత పడ్డారు. అయితే ఈ ఘటనతో తమకు ఎలాంటి సబంధం లేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) కీలక ప్రకటన చేసింది. ఆసుపత్రి పేలుడుకు ఇస్లామిక్ జిహాద్ కారణమని ఐడీఎఫ్ చెబుతోంది. ఈ పేలుడులో ఇజ్రాయెల్ సైన్యానికి ఎలాంటి ప్రమేయం లేదని ప్రకటించింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా గాజాలోని ఓ ఆసుపత్రిపై ఉగ్రవాదులు రాకెట్లు ప్రయోగించారని ఎక్స్ వేదికగా తెలిపారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఎఆఈ) ప్రతినిధి గాజాలోని ఒక ఆసుపత్రిపై దాడిపై ఖీ.ం.ఆ.ఓ. ఎఆఈ ఆపరేషనల్ సిస్టమ్స్ విశ్లేషణ గాజాలోకి ఉగ్రవాదులు రాకెట్లను కారణం అని డేనియల్ హగారి తెలిపారు. అతను అక్కడ అల్-అహ్లీ హాస్పిటల్ మీదుగా వెళుతున్నారు. దాడి జరిగిన సమయంలో సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు.

# నేను చావునోట్లో తలపెడితేనే తెలంగాణ వచ్చింది

## - మేడ్చల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

**- ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్ - మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని మరోసారి గెలిపించాలని పిలుపు**

**- కాంగ్రెస్ నేతలు కేంద్రానికి తలొగ్గి గంగిరెద్దుల్లా తలకాయలు ఊపితే.. 58ఏళ్లు గోసపడ్డాం : సీఎం కేసీఆర్**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని గుండ్లపోచంపల్లి మునిసిపల్ పరిధిలో జాతీయ రహదారి 44ప్రక్కన, బి. ఆర్.ఎస్.పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో వేలాది జనాభా పాల్గొన్నారు సభ వేదిక పై సీఎం కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కేంద్రానికి తలొగ్గి తలకాయలు గంగిరెద్దుల్లా ఊపితే 58ఏళ్లు గోసపడ్డామని ధ్వజమెత్తారు. మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. 'మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రంగారెడ్డి జిల్లాగా ఉన్న ఈ ప్రాంతాన్ని పరిపాలన సంస్కరణలో భాగంగా మేడ్చల్ జిల్లాగా చేసుకున్నాం. మంచి కలెక్టరేట్ నిర్మాణం చేసుకున్నాం. నేను స్వయంగా ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రమే ఏర్పాటుకాకపోతే పోరాటమే చేయకపోతే మేడ్చల్ జిల్లా వచ్చేది కాదని. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. మేడ్చల్ నియోజకవర్గంలో ఉండే ఓటర్లు, కార్యకర్తలు చైతన్యవంతులు. రాజకీయాలను అనునిత్యం గమనిస్తుంటారు. 20-22 ఏళ్ల కిందట ఉద్యమం ప్రారంభించిననాడు అందరూ నవ్వులాటగా చూశారు. తెలంగాణ అయ్యేదా? జరిగేదా? అని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు.






**- రాజకీయ భిక్షగాళ్లలాగా**

'ఆ రోజు వరకు దిక్కులేని స్థితిలో రాజకీయ భిక్షగాళ్లలాగా ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు పదవులు, పైరవీల కోసం ఎదురుచూశారు. ఈ రోజు అందరికీ గుర్తుండే ఉంటుంది. నాపై ఎంత నిందలు పెట్టారు? ఎన్ని రకాల అవహేళనలు చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్, ఇతర పార్టీల వారు నేను పోరాటం చేస్తున్నా కలిసిరాకపోగా అవహేళనలు చేశారు. వాటిని దిగమింగుకుంటూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ 15ఏళ్లు పోరాటం చేశాం. దాని ఫలితం తెలంగాణ రాష్ట్రం రావడం వచ్చిన రాష్ట్రం ఎలా ముందుకువెళ్తుందో మీరు అందరూ గమనిస్తున్నారు. ఆ నాడు కరెంటు లేదు. మంచినీరు లేదు. సాగునీరు లేదు. ప్రజలు వలసబోయి బతుకబోయారు. పాలమూరు లాంటి జిల్లాలు సగం ఖాళీ అయ్యి బొంబాయికి వలసపోయాయి. చాలా హృదయ విదారకమైన దృశ్యాలు. భూధాన్‌పోచంపల్లిలో ఒకటే రోజు చేనేత కార్మికులు చనిపోతే అక్కడికి పోయి ఆ నాడు ఉన్న ముఖ్యమంత్రిని జోలెపట్టి అడిగినా ఒక్కరూపాయి సాయం చేయలేదు. అంత దుర్మార్గమైన పరిపాలన కొనసాగేది' అన్నారు.

**- అవహేళనలకు గురయ్యాం..**

'తెలంగాణ ప్రజలను రెండోతరగతి ప్రజల కింద చూడబడుతూ చాలా అవహేళనకు గురవుతూ ఉండేవాళ్లం. వాళ్ల అహంకారానికి పరాకాష్ట. శాసనసభ సమావేశాలు జరుగుతుంటే ఆ నాడున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ ప్రాంతానికి ఒక్కరూపాయి ఇవ్వను ఏం చేసుకుంటరో చేసుకోండని మాట్లాడితే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే లేచి అలా ఎలా మాట్లాడుతారని సీఎంను ప్రశ్నించలేదు. బానిసల్లాగా పడి ఉండి నోర్లుమూశారు కాబట్టి అంత దుస్థితి ఉండేది. 1956లో చిన్నపొరపాటు జరిగింది. ఆ నాడు మన తెలంగాణ కాంగ్రెస్ నాయకులే కేంద్రానికి తలొగ్గి తలకాయలు గంగిరెద్దుల్లా ఊపితే 58ఏళ్లు గోసపడ్డా భయంకరమైన బాధలు అనుభవించాం. మనకు మంచినీళ్లు లేని పరిస్థితి సృష్టించారు. కరెంటు కోతలతో చాలా ఇబ్బందులుపడ్డాం. ఈ నాడు మీ అందరి బలంతో మనం గెలిచిన తర్వాత తెలంగాణను అన్నిరంగాల్లో బాగు చేసుకున్నాం. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నది. మిషన్ భగీరథ పథకంతో దేశానికే తలమానికంగా తెలంగాణ ఉన్నది. ఆదర్శవంతమైన రాష్ట్రంగా ముందుకెళ్తున్నాం. కులమతాల పట్టింపు లేకుండా రైతాంగాన్ని, పట్టణాల్లోని పేదలను ఆదుకుంటున్నాం' అని స్పష్టం చేశారు.

**- మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని మరోసారి గెలిపించాలి**

హైదరాబాద్కు వచ్చే వారు ఎక్కువ శాతం ఇక్కడే స్థిరపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. పింఛన్లను దశల వారీగా పెంచుతామన్నారు. మల్లారెడ్డి లాంటి అనుభవం ఉన్నవాళ్లు, మంచి వాళ్లు ఉంటే మేడ్చల్ అభివృద్ధి చెందుతుంది. మల్లారెడ్డి వంటి సమర్థవంతమైన నేత మేడ్చల్ నియోజకవర్గానికి కీలకమని ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వాదించాలని కేసీఆర్ ప్రజలను కోరారు. నేడు ఎన్నికల వేళ మాయమాటలు చెబుతూ వస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆచితూచి అడుగు వేయాల్సిన సమయం వచ్చిందని ఆపద మొక్కులు మొక్కే వారిని నమ్మొద్దని కేసీఆర్ కోరారు.

**- మేడ్చల్ కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ ఓ మినీ భారతదేశం**

"సమైక్యపాలనలో అరిగోసలు పడ్డ తెలంగాణ.. నేడు స్వరాష్ట్ర పాలనలో దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారింది. ఆనాడు తెలంగాణ కోసం పోరాటం చేస్తే అప్పటి కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారు. తెలంగాణ ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారింది. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ ఓ మినీ భారతదేశం. హైదరాబాద్కు వచ్చే వారు ఎక్కువ శాతం ఇక్కడే స్థిరపడుతున్నారు. వారి కోసం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తాము" అన్నారు

సీఎం కెసిఆర్ "ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేక్, ఎమ్మెల్సీ మదుసుదన నవీన్. దేశపతి శ్రీనివాస్, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం చైర్మెన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతుసమన్వయ సమితి.అధ్యక్షుడు నారెడ్డి నందారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దర్గ దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్,ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, జడిటీసీ అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జైకే శైలజాహరినాథ్, మేయర్లు మేకల కావ్య, జక్కా వెంకట్ రెడ్డి, నాయకులు వీర్లపల్లి రాజమల్లారెడ్డి. భాగ్యరెడ్డి, సద్ది సురేష్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ చేసేందుకే ధైర్యం లేదు

**కరీంనగర్ :** మలాకర్ అన్నపై పోటీ చేసేందుకు అందరూ జంకుతున్నారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ వాళ్లు హుస్నాబాద్ పారిపోయారు.. బీజేపీ వాళ్ళు పోటీకి వెన్క ముందాడుతున్నారంటూ మంత్రి తెలిపారు. గంగుల మీద పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టే అంటూ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ మంత్రి మంత్రి మాట్లాడుతూ.. మరోసారి తెలంగాణలో కేసీఆర్ కి అవకాశం ఇవ్వాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఈ పదేళ్ళలో ఎన్ని మార్పులు వచ్చాయన్నారు. మానేరు నీళ్లకోసం జరిగిన కొట్లాటలు ఇంక కళ్లముందే ఉన్నాయని తెలిపారు. నేడు ఆ పరిస్థితి మారింది..కాళేశ్వరంతో కరీంనగర్ జిల్లా అంత సజీవ జలధారగా మారిందన్నారు. అభివృద్ధికి తోడు సంక్షేమం దీటుగా సాగుతుందని తెలిపారు. కమలాకర్ నాయకత్వంలో బీసీ సంక్షేమం అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. చదువుకునేందుకు గురుకులాలు, విదేశాలకు పోయేవాళ్ళకి కూడా అండగా ఉన్నామన్నారు. హిందూ ముస్లింల మధ్య కొట్లాటలు పెట్టె సన్నాసులు కరీంనగర్ లో ఉన్నారని తెలిపారు. కమలాకర్ చేతిలో చావు దెబ్బ తిని దొంగ ఏడ్పుతో ఎంపీ అయ్యాడంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీ అయ్యాక కరీంనగర్ కి ఏం చేశారు? ఓ బడి తేలేదు? కనీసం గుడి అయినా తేలేదు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మోడీ దేవుడన్న అంటున్న బండి సంజయ్ చెప్పాలి గ్యాస్ ధర ఎంత పెరిగిందో? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ అందరి నాయకుడు.. హిందూ ముస్లిం అందరికి నేత అన్నారు. కేసీఆర్ గొప్ప హిందువు? యాగాలు యజ్ఞాలు చేశారని, నిజమైన హిందువు ఎవర్ని తిట్టడని అన్నారు. ఇక్కడ ఎంపీ మసీదులు తవ్వుదాం అంటాడు? బొందల గడ్డలు తవ్వడానికా ఎంపీ అయింది సంజయ్ అంటూ మండిపడ్డారు.

పునాదులు తవ్వండి.. అభివృద్ధి కోసం పునాదులు వేయండని అన్నారు. చావు నోట్లో తలపెట్టిన కేసీఆర్ ఒకవైపు? తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయిన బీజేపీ కిషన్ రెడ్డి, ఓటుకు నోటు దొంగ థర్డ్ క్లాస్ క్రిమినల్ రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ బీమా పథకం తెస్తున్నాం.. అధికారం ఇవ్వండి.. ఆర్నెళ్లలో అమలు చేస్తామన్నారు. కమలాకర్, కేసీఆర్ కి చెప్పినట్టు? రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేయబోతున్నామన్నారు. 15 లక్షల పరిమితితో కేసీఆర్ ఆరోగ్య రక్ష ఇస్తామన్నారు. ప్రవళిక అనే అమ్మాయి చనిపోతే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి కుటుంభం నా దగ్గరకు వచ్చారు.. వారి అమ్మాయిని వేధించారని చెప్పారని తెలిపారు. వారికి న్యాయం చేస్తాం.. ఆ అమ్మాయి తమ్ముకి ఉద్యోగం ఇస్తామని చెప్పామని మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాహుల్ వస్తాడు.. ప్రియాంక వస్తుంది.. మోసపోకండి? కార్ గుర్తుకు ఓటేసి కేసీఆర్ ని దీవించండి అని మంత్రి కేటీఆర్ అన్నారు.

## సచివాలయాలతోనే గ్రామ అభివృద్ధి

**బేతంచర్ల** ఉదయం న్యూస్: బేతంచర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో అద్దె భవనంలో ఉంటున్న సచివాలయ భవనం కు ప్రభుత్వ స్థలం కేటాయించి 40 లక్షల రూపాయలతో బిల్డింగ్ ను పూర్తి చేశారు. దానిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సచివాలయాలు తోడ్పడుతున్నాయని దీని ద్వారా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్, పిట్టల జాకీర్, కాజా, అమ్మన్ని, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్విలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల** ప్రముఖ విద్యాసంస్థ ఎన్ ఎస్.వి. జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ వేడుకను పురస్కరించుకొని ముస్తాబైన కళాశాల విద్యార్థినులు తీర్చి దిద్దిన బతుకమ్మ ను కీర్తిస్తూ పాడిన పాటలతో ఆ కళాశాల ప్రాంతం ఆహ్లాదంతో నిండిపోయింది. బతుకమ్మ ను పురస్కరించుకుని పలువురు విద్యార్థినులు మహిషాసురమర్ధిని, నవదుర్గ మాతల వేశదారణలు ఆహుతులను, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆర్కే, ఎన్ఎస్వీ కళాశాలల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి అద్దం పడుతున్న బతుకమ్మ వేడుకను అన్ని కళాశాలలో ఘనంగా జరుపుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, పలువురు ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థినులు, పలువురు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రంప్రభుత్వం దసరా, దీపావళి కానుక ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యం (డీఏ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఆమోదం తెలిపింది. డియర్నెస్ అలవెన్సు 42 శాతం నుంచి 46 శాతానికి పెంచారు. 2023, అక్టోబర్ 18, బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో డియర్నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం తెలిపింది. డియర్నెస్ అలవెన్స్ పెంపుతో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు అక్టోబర్ నెల జీతం ఇచ్చే అవకాశం ఉంది. కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు అక్టోబర్ నెల జీతంతోపాటు జూలై నుంచి సెప్టెంబర్ వరకు బకాయిలు కూడా ఇయ్యవచ్చు. అక్టోబర్ 15 నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 24న దసరా. 2023 నవంబర్ 12న దీపావళి. ఇలాంటి పరిస్థితుల్లో పండుగ సీజన్లో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల డియర్నెస్ అలవెన్సు పెంచాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 47 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. కరువు భత్యం పెంపుతో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ద్రవ్యోల్బణం నుంచి గొప్ప ఉపశమనం లభించనుంది. ఇటీవలి కాలంలో ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. ఆగస్టులో 6.83 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్ లో 5.02 శాతానికి తగ్గింది. అంతకుముందు 2023 జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 7.44 శాతానికి చేరుకుంది. ఆగస్టులో 9.94 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 6.56 శాతానికి తగ్గింది.

## ఘనంగా డాక్టర్ కల్వకుంట్ల
# సంజయ్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయులు, బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఎండి సనావుద్దీన్,గెల్లె గంగాధర్, యూత్ అధ్యక్షులు జాల వినోద్, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు , ప్రచార కార్యదర్శి చిత్తారి ఆనంద్, మైనార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఎండిఅస్లాం, ఆమేర్, ప్రధాన కార్యదర్శి ఎండి అర్భాజ్, తలహా, తదితరులు పాల్గొన్నారు.....

# ఓపెన్ స్కూల్లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను పూర్తి చేయండి

**- నాడు నేడు క్రింద చేపట్టిన పనులకు ఎక్స్పెండిచర్ బుక్ చేయండి**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్**





**నంద్యాల** రెండవ విడత మన బడి నాడు నేడు పథకం కింద పనులు చేపట్టి ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత ఇంజినీర్లు, ఎంఈఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నాడు నేడు పనుల ఎక్స్పెండిచర్ బుకింగ్, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో సుధాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెండవ విడత నాడు నేడు కింద పనులు చేపట్టి 62 ప్రభుత్వ పాఠశాలల్లో ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని ఎంఈఓ, సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. ప్రతి మండలంలో ఖచ్చితంగా 4 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేసి ఈ నెలాఖరు లోపు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల ప్రగతిపై ప్రతి రోజు డిఈ, ఎఈలు పర్యవేక్షించి నివేదికలు ఇవ్వాలన్నారు. నిధులకు కొరత లేదని పనులు నాణ్యతతో చేపట్టి... పూర్తయిన పనులకు ఎప్పటికప్పుడు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్లాబ్ పెండింగ్ ఉన్న 99 అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెలాఖరులోపు స్లాబ్ పడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.×ఓపెన్ స్కూల్లో పెండింగ్ వున్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బడి ఈడు పిల్లల గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నమోదుకు సంబంధించి పెండింగ్లో ఉన్న బ్లాక్ టిక్ లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ్మోహన్, డిఈ, ఎఈలు, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమికి ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకఏర్పాట్లు

**- పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాట్లకు పరిశీలన**



**నందికొట్కూర్** విజయదశమికి నందికొట్కూర్ పట్టణంలో జమ్మి చెట్టు (శమీ వృక్షం) దగ్గర అంగరంగ వైభవంగా భక్తులు ప్రత్యేక పూజలకు పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి బుధవారం ఏర్పాట్లను పూర్తి చేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం విజయదశమి పండుగ సందర్భంగా... జమ్మి చెట్టు (శమీ వృక్షం) దగ్గర ప్రత్యేక పూజల నిమిత్తం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది అదేవిధంగా పట్టణ ప్రజలు విజయదశమి బంధు వర్గం కుటుంబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మీడియా ద్వారా పట్టణ ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా పట్టణ ఎస్సై యన్.వి రమణ శమీ వృక్ష పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు బద్దుల శ్రీకాంత్, నందికొట్కూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ స్వామిదాసు రవికుమార్, రిటైర్డ్ ఎంఈవో సుబ్బారాయుడు, కాళ్ళూరి శివప్రసాద్, బన్నూరు ఎల్లారెడ్డి, అచ్చెన్న, చింతా నాగరాజు, ఆర్ట్ శ్రీను, రజిని కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహన సేవలో ఆకట్టుకున్న కళా బృందాల ప్రదర్శన



**తిరుమల** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనసేవలో వివిధ రాష్ట్రల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 11 కళాబృందాలు, 281 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. తెలంగాణ జానపద కళారూపమైన మాథురి నృత్యాన్ని హైదరాబాదుకు చెందిన గణేష్ బృందం నయనానందకరంగా సాగింది. వికారాబాదుకు చెందిన అశోక్ బృందం గుస్సాడి నృత్యం, అశోక్ బృందం చేసిన లంబాడి నృత్యం నయనానందకరంగా సాగింది. తిరుపతికి చెందిన శ్రీనివాసరావు బృందం వాగ్గేయ కుసుమాంజలి అనే నృత్య రూపకం, ధనశ్రీ బృందం ప్రదర్శించిన అన్నమయ్య సంకీర్తనా నృత్యం నేత్రపర్వంగా సాగింది. బాలాయపల్లె మండలానికి చెందిన మని ఆధ్వర్యంలో చెక్క భజన ఉత్సాహాన్ని నింపింది. విశాఖపట్నంకు చెందిన సునీత బృందం ఆధ్వర్యంలో కోలాట నృత్యాలు, అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపాటి మండలానికి చెందిన శ్రీమతి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట ప్రదర్శన కనువిందు చేసింది. తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులు సంప్రదాయ నృత్యంతో అలరించారు.

# థ్యాంక్యూ సోహెల్

ఈ మధ్య కాలంలో మన తెలుగు సినిమాలు చరిత్రని తిరగ రాస్తున్నాయి. ఒకప్పుడు బాలీవుడ్ సినిమాలు ప్యాన్ ఇండియాగా ప్రసిద్ధి చెందేవి. దీనిని బహుబలి తిరగరాసింది. తెలుగు సినిమా దర్శక నిర్మతల ఆలోచనే అందుకు కారణం. బహుబలి మొదలు దాదాపు అప్పటి నుంచి తెలుగు సినిమాలు ప్యాన్ ఇండియాగా రిలీజ్ అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే కొన్ని కొన్ని సినిమాలు తెలుగు తెరపైన చరిత్రను తిరగ రాస్తున్నాయి. చిన్న చిన్న సినిమాలు.. పెళ్లి చూపులు, బలగం లాంటి సినిమాలు తెలుగు వెలుగును చాటాయి. మరికొద్ది సినిమాలు తెలుగులో కొత్త దనాన్ని కొత్త జోనర్లని వెతుకుతున్నాయి. ప్రేక్షకులకు కొత్త ఆలోచనలు పుట్టిస్తున్నాయి. అలాంటి కొత్త దనాన్ని చూపిన సినిమా ఒకటి ఈ మధ్య కాలంలో ఓ వెలుగు వెలిగింది. అదే మిస్టర్ ప్రెగ్నెంట్. ఈ సినిమాను నేను ఓటీటీలో చూశాను దాని గురించి మీతో పంచుకోవాలనిపించింది. అందుకే ఈ రివ్యూమైక్ మూవీస్ బ్యానర్పై అప్పి రెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈ సినిమాకు శ్రీనివాస్ వింజనం పాటి దర్శకత్వంలో వచ్చింది మిస్టర్ ప్రెగ్నెంట్. ఈ సినిమాలో సయ్యద్ సోహైల్, రూపా కొడవాయర్, రాజా రవీంద్ర, బ్రహ్మాజీ, సుహాసినీ ప్రధాన పాత్రల్లో కనిపించి మెప్పించారు. ఈ సినిమాలో హీరో సోహైల్ ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. భార్యపై అపురూపమైన ప్రేమతో ఉంటాడు. పెళ్లికి ముందే భార్యని పిల్లలు కనవద్దు అనే కండిషన్ పెట్టి మరి పెళ్లి చేసుకుంటాడు. అందుకు కారణం డెలివరీ సమయంలో తన తల్లి చనిపోవడమే. ప్రేమించింది కాబట్టి పిల్లలు వద్దు అన్న కండిషన్ని ఒప్పుకుని పెళ్లి చేసుకుంటది రూపా కొడవాయర్. వీరి ప్రేమ పెళ్లిగా మారి సంతోషంగా సాగుతున్న తరుణంలో నటి గర్భవతి అవుతోంది. దీంతో హీరో సోహెల్ ఆమెతో దూరం దూరంగా ఉంటాడు. ఈ విషయన్ని జీర్ణించుకోలేని హీరోయిన్ తన స్నేహితురాలికి అబర్షన్ కోసం హెల్ప్ చేయమని సహాయం అడుగుతుంది. దీనిని చాటుగ విన్న హీరో కంప్యూటర్ లో మగాడు పిల్లల్ని కన్నాడు అని చూస్తాడు. దీంతో ఇదే విషయాన్ని భార్యకు చెబుతాడు. పిల్లల్ని కందాం కాని నువ్వు కాదు నేను అంటాడు. దీంతో షాక్ కు గురైన హీరోయిన్ అందుకు ముందు అంగీకరించదు. చివరగా సోహెల్ నచ్చుజెప్పడంతో అమెక ఒప్పుకుంటోంది. అంతే వీరిద్దరు డాక్టర్ లను కలుస్తారు. చాలామంది డాక్టర్స్ చేతులు ఎత్తేస్తారు. ఎగతాలి చేస్తారు. అయినా సరే పట్టు వదలని సోహెల్ రూపా కొడవాయిర్ డాక్టర్ ల వేటలోనే ఉంటారు. ఒకరోజు అనుకోకుండా డాక్టర్ గా నటించిన సుహాసిని ఇంటర్వ్యూను ఓ అసుపత్రిలో ఉండి టీవీలో చూస్తారు. అంతే ఆలస్యం చేయకుండా సుహాసిని వెళ్లి కలుస్తారు. ఆ విషయాన్ని నలుగురికీ తెలియకుండా ఉంచాలని డాక్టర్ ని కోరుతారు. ఆమె దానికి సహకరించడంతో సుహాసిని సహాయంతో సోహెల్ ప్రెగ్నెంట్ అయి బేబీని కంటాడు. ఇది ఇలా ఉంటే ఈ సినిమాలో సోహెల్ ప్రెగ్నెంట్ అయినా విషయం దాచాలి అనుకున్న దాగదు. సోహెల్ ప్రెగ్నంట్ చెకప్ చేయించుకునే సమయంలో విలన్ ఓ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాడు. దీంతో సోహెల్ ప్రెగ్నెంట్ అన్న విషయం అంతటా తెలిసిపోతుంది. చుట్టుపక్కల వారు, అయిన వారు కానీవారు మీడియా అందరూ సోహెల్ దంపతులను ఎగతాలి చేస్తుంటారు. అసలు ఈ ఆలోచన ఎలా వచ్చింది అని సోహెల్ దంపతులను ఇబ్బందికి గురిచేస్తారు. ఈ బాధను భరించలేక రూపా కొడవాయర్ సోహెల్ ని వదిలి వెళ్లిపోతుంది. సోషెల్ కి డెలివరీ డెట్ దగ్గర పడుతున్న సందర్భంలో తోడులేక నరకం అనుభవిస్తాడు. అలాంటి సమయంలో కూడా మీడియా సోహెల్ ని చుట్టు ముడుతోంది. ఏ భార్య కోసం ఇదంతా చేస్తాడో అలాంటి భార్యే తనని వదిలేసి పోవడం భరించలేని సోహెల్ మీడియా ముందుకు వచ్చి చిన్నప్పుడు చనిపోయిన అమ్మకథను చెప్పి.. నేను చిన్నప్పటి నుంచి అనాధని నాకు ఎవరూ లేరు. అన్ని తెలిసి కూడా నా భార్య నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అలాంటి భార్య కూడా మా అమ్మలాగా నన్ను ఒంటరి చేసి వెళ్లి పోతుందేమో అన్న భయంతో నేను ఇలా చేశాను. ఇది తప్పా. ప్రపంచంలో ఎన్నో జరుగుతున్నాయి. హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు దోపిడీలు ఇలా చెప్పుకుంటే పోతే చాలా చాలా ఉన్నాయి. కానీ మీకు ఇదంతా పెద్ద విషయాలు కావు ఒక మంచి పనిచేసే నేనే మీకు విశేషం. అయినా పిల్లల్ని కనడం అంత పెద్ద తప్పా. పిల్లల్ని కనడం ఎంత కష్టమో మీకు తెలుసా తినాలని ఉంటుంది కానీ తినలేం ఏదో ఒకటి తిని కడుపు నింపుకుందామంటే వాంటింగ్స్ కడుపులోని పేగులు బయటికి వచ్చేలా వస్తుంది. మోయలేనంత బరువును మోస్తు.. ఇంటి పనులు చేయాలి ఈ విషయం మీకు తెలుసా.. బేబీ కడుపులో తన చిన్ని చిన్ని పాదాలతో తంతున్నప్పుడు కలిగే ఆనందం ఏంటో మీకు తెలుసా.. చావును చూసి బిడ్డను కనే బాధేంటో మీకు తెలుసా ఇవేవి మీకు తెలియవు కానీ నాకు తెలుసు. మీ అందరికీ ఇష్టం ఉన్న లేకపోయినా నేను బేబీని కంటాను. కానీ నాది చిన్న విన్నపం నాకు బేబీ పుట్టిన తర్వాత నా బేబీని నాలా ఇబ్బంది పెట్టకండి తను చదవాలి. ఎదగాలి అని మీడియాతో చెప్పిన వాఖ్యాలు ప్రతి స్త్రీని కన్నీటీ పర్యంతరం చేస్తుంది. బిడ్డను కనడమే తక్కువగా చూసే మన దేశంలో ఆడపిల్లలే కాదు మగాళ్లు కూడా పిల్లల్ని కనవచ్చు.. అని చూపిస్తూ.. డెలివరీ సమయంలో స్త్రీలు పడే ఆవేధనను సోహెల్ తో చెప్పించి స్త్రీ జాతి ఔన్యతాన్ని చాటిన సినిమా దర్శక నిర్మతలకు ప్రత్యేకంగా ఈ సినిమాను చేయడానికి సాహసం చేసి ఒప్పుకున్న హీరో సోహుల్ భాయ్ కి థ్యాంక్ యూ.. థ్యాంక్యూ సో మచ్ భాయ్..

**అమీనా కలందర్**
**జర్నలిస్ట్, కవయిత్రి, రచయిత్రి**



## మాజీ సర్పంచ్‌లకు
# 10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలి

**- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి,బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి లకు వినతి**

**జగిత్యాల** ఐదు సంవత్సరాలు ప్రజా సేవలో ఉండి గ్రామాలాభివృద్ది ధ్యేయంగా పనిచేసి ఆర్థికంగా నష్టపోయిన మాజీ సర్పంచులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణలు కోరారు. జగిత్యాలలో జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణతో కలిసి దేవయ్య బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ లకు 10 వేల పెన్షన్, పేదలయిన వారికీ, మాజీ సర్పంచ్ల మృతి చెందితే ప్రభుత్వ లాంచనలతో అంత్యక్రియలు జరిపించాలని, పేదలకు డబుల్ బెడ్ రూమ్, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా, బస్సు పాసులు, ప్రతి జిల్లాకేంద్రంలో భవనం లాంటివి నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మాజీ సర్పంచ్ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా, నిరవధిక దీక్షలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా మాజీ సర్పంచ్ లము వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలిసి సమస్యలు విన్నవించామని తెలిపారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన మాజీ సర్పంచులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి లను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించామని తెలిపారు.రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి లు మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని దేవయ్య, నారాయణలు తెలిపారు. సమావేశంలో విద్యాసాగర్ రావు, గంగాధర్, లక్ష్మణ్, గంగయ్య ,జలపతి, నర్సయ్య, రాజా గంగారాం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషి

**- మంత్రి పినిపే విశ్వరూప్**

**అల్లవరం** సముద్ర తీర ప్రాంత ప్రజలకు సురక్షిత త్రాగునీరు రహదారుల నిర్మాణానికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు మంగళ వారం అల్లవరం మండల పరిధిలోని మొగళ్ళమూరు గ్రామంలో వేదాంత క్లీన్ ఎనర్జీ ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులైన రూ.28.24 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 40,000 లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంకును రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ మరియు స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత గా నూతనంగా నిర్మించిన తాగునీటి సరఫరా ఓహెచ్ఎస్ఆర్ను మంత్రివ ర్యులు పార్లమెంట్ సభ్యులు ప్రారంభించారు. తదుపరి అదే మండల పరిధిలోని కొమరగిరిప ట్నం ఆర్ అండ్ బి రోడ్ నుండి జాంబవానిపేట ( వయా) ఉత్తగుంటసావరం వరకు పంచాయతీరాజ్ రూరల్ రోడ్ ప్రాజెక్ట్ నిధులైన రూ 70.53 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రోడ్డును మంత్రి శాసనమం డలి సభ్యులు ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని కొమరగిరిపట్నంలో పంచాయి తీరాజ్ రూరల్ రోడ్ ప్రాజెక్ట్ నిధులైన రూ.258.87 లక్షల అంచనా వ్యయంతో కొడప నుండి కొడపదిరి బ్రిడ్జి నిర్మాణనీతో సహా నిర్మించిన పంచాయతీరాజ్ రోడ్డును మంత్రి వర్యులు శాసన మండలి సభ్యులు ప్రారంభించారు. అనంతరం అమలాపురం- బెండమూర్లంక ఆర్ అండ్ బి రోడ్డు నుండి రెబ్బనంపల్లి వయా వరద కట్ట మీదుగా పాలగుంట చెరువు వరకు పంచాయతీరాజ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు ద్వారా సుమారు రూ. 128.99 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రోడ్డును మంత్రి, శాసనమండలి సభ్యులు ప్రారంభిం చారు. అదేవిధంగా మొగళ్ళమూరు ఆర్ అండ్ బి రోడ్డు వయా జాంబవా నిపేట గురుకుల పాఠశాల ఎస్సీ ప్రాంతం వరకు పంచాయతీరాజ్ రూరల్ రోడ్ ప్రాజెక్ట్ నిధులైన సుమారు రూ 92.44 లక్షల అంచ నా వ్యయంతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డును మంత్రివర్యులు శాసన మండలి సభ్యులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రామాలలో త్రాగునీరు రోడ్లు వంటి మౌనికవసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలకు రహదారుల వసతి కల్పించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటును అందిం చడం జరుగుతోనీదన్నా రు ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దనీగేటి డోలామణి రుద్ర జడ్పిటిసి గౌతమి ఎంపీపీ శేషారావు, కే బాపూజీ, సురేష్ వర్మ చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభ సర్వం సిద్ధం..

**- నేడే ఎమ్మిగనూరుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాక**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడే అనగా గురువారం 19వ తేదీ తాడేపల్లిగూడెం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చేరుకోనున్నారు. ఉదయం 8:30 గంటలకు హెలిప్యాడ్ ప్రాంతంలో చేరుకొని తన కాన్వాయ్ బస్ ద్వారా ప్రజలకు అభివాదం తెలుపుతూ 10 గంటలకు సభ ప్రాంగణంకు చేరుకుంటారు. అనంతరం సభా వేదికపై జగనన్న చేదోడు చేతివృత్తుల కార్యక్రమంపై ప్రసంగిస్తారు. సభ, సభా ప్రాంగణం చుట్టూ జిల్లా అధికారాలుతో పాటు ఎమ్మెల్యే చెన్నకేషవరెడ్డి లు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ వైయస్ జగన్ అభిమానులతో పాటు ఎమ్మిగనూరు మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల నుంచి దాదాపు లక్ష మందికి పైగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను వీక్షించడానికి పెద్ద ఎత్తున జనం చేరుకుంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కూష్మాండా దేవి అలంకరణలో బాల త్రిపుర సుందరి దేవి

**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోదేవి శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం లో దేవి శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం అమ్మవారిని కూష్మాండా దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి సిద్ధాంతి మాట్లాడుతూ ఆరాధించడం వల్ల సర్వ శుభ ఫలితాలు పొందవచ్చునన్నారు. ప్రత్యేకించి స్త్రీలు సౌభాగ్యం కోసం సత్సంతానం కోసం కుటుంబ సౌఖ్యం కోసం అమ్మవారిని అర్చిస్తారని.శ్రీ చక్రంతో కూడుకున్న అతి పురాతనమైన కుష్మాండ దేవి ఆలయం వారణాసిలో ఉందని దీన్నే దుర్గా కుండ్ అని కూడా పిలుస్తూ ఉంటారని తెలిపారు. శాస్త్రం ప్రకారం ఉపాసనాపరులు నాలుగవ దుర్గగా ఈ కుష్మాండా రూపంలో అమ్మవారిని అర్చిస్తారని అమ్మవారి తొమ్మిది అవతారాల విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద విత్తనం చేశారు. శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠ ప్రతినిధి ఈమని శశి కుమార్ శర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# తిరుచానూరు శిల్పారామంలో సుందరీకరణ పనులు...

**తిరుపతి** శిల్పారామం కు వచ్చే సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే మా లక్ష్యం అని పరిపాలన అధికారి ఖాదర్ వలీ స్పష్టం చేశారు. తిరుచానూరు సమీపంలో గల శిల్పారామం లో సుందరీకరణ పనులను మొదలుపెట్టారు. శిల్పారామం ప్రారంభించిన దాదాపుగా 20 సంవత్సరాలు తర్వాత సోదరీకరణ పనులను చేపట్టారు. ఈ సుందరీ కరణ పనులలో భాగంగా దశావతారల విగ్రహాలకు రంగులు వేయడం, పాత స్టాల్స్ ను రిపేర్ చేసి కొత్త స్టాల్స్ ను నిర్మించడం , కొత్తగా పచ్చిక్క బైళ్లను అమర్చడం, కళావేదికకు కొత్తగా రంగులు వేయడం, కాలువలను పునర్ నిర్మించడం,రాజస్థానీ గెజిబో లను నిర్మించడం వంటి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి ఖాదర్ వలీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ , కల్చరల్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.శ్యామ్ సుందర్ రెడ్డి ప్రయత్నం మేరకు ప్రభుత్వం నుండి సుందరీకరణ పనులకు దాదాపుగా కోటి రూపాయల వరకు మంజూరయ్యాయని తెలిపారు. రాబోయే నవంబర్ 15వ తారీకు లోపల ఈ పనులను పూర్తి చేసి పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. దాదాపు 15 ఎకరాల విస్తీర్ణం గల శిల్పారామం లో ఈ పనులను పూర్తి చేసిన వెంటనే మరిన్ని సుందరీ కరణ పనులను చేపడతామని తెలిపారు.

# తమిళనాడు గవర్నర్ స్పెషల్ ఎస్కార్ట్ ఎస్సై మనోహర్ గుండెపోటుతో మృతి

**- మనోహర్ బద్వేల్ వాసి**

**- అధికారిక లాంచనాలతో బద్వేల్ లో అంత్యక్రియలు**

**బద్వేలు** తమిళనాడు గవర్నర్ దగ్గర స్పెషల్ ఎస్కార్ట్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న జి మనోహర్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు.మనోహర్ రాజీవ్ గాంధీ మరియు జయలలిత ఎస్కార్ట్ కమాండోగా విధులు నిర్వహించారు..మృతుడు స్వగ్రామం బద్వేల్ తమిళనాడు పోలీస్ లు బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపి అంత్యక్రియలు నిర్వహించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు

**తుగ్గలి** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలు అందుతున్నాయని సచివాలయాల కన్వీనర్ హనుమంతు,ఎంపీటీసీ రామాంజనమ్మ, సర్పంచ్ పుష్పవతి,సర్పంచ్ గౌరవ సలహాదారులు రవి లు తెలియజేశారు.

బుధవారం మండల పరిధిలోని శభాష్ పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో అధికారులు “జగనన్న ఆరోగ్య సురక్ష” పథకం కార్యక్రమాన్ని యంపిటిసి రామాంజనమ్మ,సర్పంచ్ పుష్పవతి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామానికే ప్రత్యేక వైద్యులు వచ్చి, వైద్య సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ పథకం ను ప్రవేశపెట్టాడని,అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కర్నూలు నుండి విచ్చేసిన వైద్యులు జనరల్ సర్జన్ సంతోష్,జనరల్ మెడిసిన్ తన్వీర్ అహమ్మద్,ప్రాంతీయ వైద్యులు హరిత, మెహనాజ్ పాషా,కంటివైద్య నిపుణులు హనుమంతు రెడ్డి,డిపియంఓ మరియాదాస్ లు శిబిరానికి విచ్చేసిన వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

# నేనంటే నేను సీఎం

దీంతో కాంగ్రెస్ మార్కు రాజకీయం మొదలైంది. తాము కూడా సీఎం రేసులో ఉన్నామంటూ ఆశావహులు ముందుకు వస్తున్నారు.

### అందరూ సీఎంలే

కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి అభ్యర్థులే. పార్టీ అధికారంలో లేకపోతే కంటికి కూడా కనిపించరు. కానీ ఎన్నికలు వచ్చే సరికి తానే ముఖ్యమంత్రి అభ్యర్థిని అని తెరపైకి వస్తారు. ఇలాంటి వారిలో జానారెడ్డి ఒకరు. ముఖ్యమంత్రి అవుతానని ఆయన మీడియాను పిలిచి చెప్పుకున్నారు. ఆయన కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత ఎక్కడా పార్టీ కార్యక్రమాల్లో కనిపించింది లేదు. కేవలం సీనియర్ నేత అన్న ట్యాగ్ పెట్టుకుని ఇలాంటి స్టేట్ మెంట్లు ఇస్తూ ఉంటారు. ఇప్పటికే ఇలాంటి నేతల్ని చాలా వరకూ హైకమాండ్ కట్టడి చేసింది. ఇతర పార్టీలు ఇలాంటి కాంగ్రెస్ నేతల డిమాండ్లను చూపించి కాంగ్రెస్‌లో ఆరు నెలలకో ముఖ్యమంత్రి వస్తారని సెటైర్లు వేస్తూ ఉంటారు. చాలా మంది నేతలు గతంలో ఇలాంటి ప్రకటనలు చేసేవారు. ఇప్పుడు వారికీ ఓ క్లారిటీ ఉంది. పార్టీని ఎవరు నడిపిస్తున్నారో. ఎవరు మాస్ లీడరో స్పష్టత ఉంది. అయినా ఒకరి కష్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేందుకు ఏ మాత్రం సంకోచించబోమని జానారెడ్డి లాంటి వాళ్లు ముందుగానే రెడీ అవుతున్నారు.

### పాజిటివ్ టాక్తో.?

కాంగ్రెస్‌కు ఏదైనా కొద్దిగా పాజిటివ్ వాతావరణం కనిపిస్తే చాలు కొంత మంది మీద పడిపోతారు. మాకంటే మాకు అని రచ్చ చేసుకుని వడ్డించిన విస్తరిని కలగాపులగం చేసుకుని ఎవరికీ ఏమీ దక్కకుండా చేసుకుంటారు. అలాంటి రాజకీయాలు ఇప్పుడు కూడా ప్రారంభమయ్యాయి. ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బట్టి విక్రమార్క తామూ సీఎం రేసులో ఉన్నామంటున్నారు. రేవంత్‌రెడ్డి ఆల్‌రెడీ ఫిక్స్ అయ్యారు. తాజాగా ఇందులో జానారెడ్డి చేరారు. కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను నిజం చేస్తారా లేక కలహాలు లేని కాంగ్రెస్ అని నిరూపిస్తారా చూడాలి.

# దేశంలో భారీగా న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు

బదిలీ చేశారు.

### నూతనంగా నియమితులైన ఇతర జడ్జిల వివరాలు

1. అభయ్ జైనారాయణ్ జీ మంత్రి– అడిషనల్ జడ్జి, బాంబే హైకోర్టు
2. శ్యామ్ చగన్ లాల్ చందక్– అడిషనల్ జడ్జి, బాంబే హైకోర్టు
3. నీరజ్ ప్రదీప్ ధోతే– అడిషనల్ జడ్జి, బాంబే హైకోర్టు
4. జాన్సన్ జాన్– అడిషనల్ జడ్జి, కేరళ హైకోర్టు
5. గోపీనాథన్.యు.గిరీశ్– అడిషనల్ జడ్జి, కేరళ హైకోర్టు
6. సి.ప్రదీప్ కుమార్– అడిషనల్ జడ్జి, కేరళ హైకోర్టు
7. షాలిందర్ కౌర్– అడిషనల్ జడ్జి, ఢిల్లీ హైకోర్టు
9. రవీందర్ దుదేజా– అడిషనల్ జడ్జి, ఢిల్లీ హైకోర్టు
10. రవీంద్ర కుమార్ అగర్వాల్– అడిషనల్ జడ్జి, చత్తీస్ గఢ్ హైకోర్టు
11. విమల్ కన్నయ్యాలాల్ వ్యాస్– జడ్జి, గుజరాత్ హైకోర్టు
12. కేవీ అరవింద్– అడిషనల్ జడ్జి, కర్ణాటక హైకోర్టు
13. సవ్యసాచి దత్తా పురకాయస్త– జడ్జి, త్రిపుర హైకోర్టు
14. బిశ్వజిత్ పాలిత్– అడిషనల్ జడ్జి, త్రిపుర హైకోర్టు

### బదిలీ అయిన ఇతర న్యాయమూర్తులు

1. ఎస్పీ కేశర్వాణి– అలహాబాద్ హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ
2. రాజ్ మోహన్ సింగ్– పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ
3. సుధీర్ సింగ్– పాట్నా హైకోర్టు నుంచి పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టుకు బదిలీ
4. ఎంవీ మురళీధరన్– మణిపూర్ హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ
5. మధురేశ్ ప్రసాద్– పాట్నా హైకోర్టు నుంచి కలకత్తా హైకోర్టుకు బదిలీ
6. అర్విందర్ సింగ్ సంగ్వాన్– పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ
7. అవనీశ్ జింగాన్– పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ
8. అరుణ్ మోంగా– పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ
9. ఐవీ రాజేంద్రకుమార్– అలహాబాద్ హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ
10. నాని తగియా– గౌహతి హైకోర్టు నుంచి పాట్నా హైకోర్టుకు బదిలీ
11. లపితా బెనర్జీ– కలకత్తా హైకోర్టు నుంచి పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టుకు బదిలీ

# పుణ్యానికి తెలంగాణ రాలేదు

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. 'ఉద్యమంలో నేను పాట రాశాను. పక్కనే కృష్ణమ్మ ఉన్న ఫలితం లేకపాయే, పాలమూరు, నల్గొండ, ఖమ్మమెట్టు పంటలు ఎండిపాయే అని పాట రాశా. పాలమూరు నా గుండెల్లో ఉంటుంది. వైద్యశాఖ మంత్రిగా తొలి కేబినెట్ లో లక్ష్మారెడ్డి చేసిన పనులు. కాంగ్రెస్ దశాబ్దాలుగా పాలించినా నీళ్లు ఇవ్వలేదు. జూరాల చిన్న ప్రాజెక్టు అందులోంచి ఇక్కడికి నీళ్లు ఇస్తారంట. ఆ నీళ్లు ఇస్తే రెండు రోజుల్లో జూరాల ఎండిపోతుంది. శ్రీశైలంలో మనకు వాటా ఉంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి నీళ్లు తెచ్చాం. 1956లో చిన్న పొరపాటు జరిగింది. మనల్ని తీసుకెళ్లి ఏపీలో కలిపారు. దాంతో పాలమూరు జిల్లా కరువుతో ఖాళీ, వలసపోయింది. ఉమ్మడి జిల్లాకు చెందిన కవి గోరటి వెంకన్న ఈ దుస్థితిపై పాటలు రాశారు. తెలంగాణ ఈజీగా రాలేదు. ఎంతో మంది ప్రాణత్యాగం చేశారు. నేను సైతం ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రం సాధించుకున్నాం. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు మనం ప్రారంభించుకున్నామని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లకు పేరు వస్తుందని కాంగ్రెస్ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇప్పుడు జడ్చర్లలో, పాలమూరులో కరువు లేకుండా చేస్తాం. ఉద్దండాపూర్ ప్రాజెక్టు పూర్తయితే ఓవైపు కరివెన ఉంటది. నీళ్లతో జడ్చర్ల సస్యశ్యామలం అవుతది, లక్షా 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తే కరువు మనవైపు కన్నెత్తి కూడా చూడదు. హైదరాబాద్ కు సమీప ప్రాంతం. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఇంకా దగ్గరగా ఉంటది. జడ్చర్లను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది. పెండింగ్ ప్రాజెక్టులు కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటున్నాం. అనుమతులు వస్తున్నాయి కనుక త్వరలోనే ఉమ్మడి పాలమూరు అద్భుతంగా మారనుంది. గతంలో ఎండిపోయిన భూములు, ఇప్పుడు ఎటు చూసినా నీళ్లు పారి పచ్చని పంటలతో కనిపిస్తుంది. కుల, మతాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. మైనార్టీ, దళితులు, గిరిజనులు, బీసీల బిడ్డలకు పాఠశాలలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు అగ్రవర్ణ పేదల పిల్లలకు స్కూల్స్ ఏర్పాటుచేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించాం. ముస్లింలకు సెల్యూట్ చేస్తున్న. మిలాద్ ఉన్ నబి, వినాయక చవితి ఒకేరోజు రావడంతో ముస్లిం సోదరులు తరువాత జరపడానికి ఒప్పుకోవడం గర్వకారణం. రైతుల అప్పులు మాఫీ చేశాం. ఇంకో పదేళ్లు కష్టపడితే రాష్ట్ర రైతుల దేశంలోనే గొప్ప రైతుగా మారతాడు. కర్ణాటకలో కాంగ్రెస్ 20 గంటల కరెంట్ అని హామీ ఇచ్చారు. గెలిచాక ఇప్పుడు కేవలం 5 గంటల కరెంట్ ఇస్తామని హామీ తప్పారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రైతులకు కేవలం 3 గంటల కరెంట్ చాలు అంటుండు. 24 గంటల కరెంట్ కావాలో, మూడు గంటలు చాలో తేల్చేకోవాలి. దేశంలో రైతులకు రోజు మొత్తం కరెంట్ ఇచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ మాత్రమే. ప్రధాని మోదీకి కూడా ఈ పని చేయడానికి సాధ్యం కాలేదు' అన్నారు కేసీఆర్. ఎన్నికల్లో నెగ్గాక 2 పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామన్నారు. ఉద్దండాపూర్ లో ప్రజల కోసం భూములు ఇచ్చిన వారికి న్యాయంగా నష్టపరిహారం అందిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జడ్జర్లలో మరోసారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉద్యమ సమయంలో తనతో పాటు నిలిచిన నేత, రాష్ట్రం కోసం పదవికి రాజీనామా చేశారని లక్ష్మారెడ్డిని ప్రశంసించారు. ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటువేసి తమను ఆశీర్వదించాలని సీఎం కేసీఆర్ కోరారు.

# పొత్తు పొడిచేనా.?

అవసరమని తెలిపారు. ఈ మేరకు జనసేన ఓ ప్రకటన విడుదల చేసింది. బీజేపీకి తొలి నుంచి పవన్ మద్దతుగా నిలుస్తున్నారు. ఏపీలో ఆ పార్టీతో ఆయన పొత్తులో ఉన్నారు. గతంలోనూ జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీకి పవన్ మద్దతు ఇచ్చారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌తో తెలంగాణ బీజేపీ నేతలు భేటీ కావటం చర్చనీయాంశమైంది.

అయితే తెలంగాణ టీడీపీ నేతలు కూడా జనసేనతో పొత్తు పెట్టుకుంటామని ప్రకటించారు. ఈ విషయమై పవన్‌తో చర్చిస్తామని ఈ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడించారు. అయితే అంతకు ముందే 32 స్థానాలకు జనసేన అభ్యర్థులను కూడా ప్రకటించింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు పవన్‌తో భేటీ కావటం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ రెండు పార్టీలు పొత్తు పెట్టుకుంటాయా ? ఒకవేళ పొత్తు పెట్టుకుంటే టీడీపీ పరిస్థితేంటి ? అనే చర్చ తెరపైకి వచ్చింది.

# మహిళా శిశు సంక్షేమశాఖపై సమీక్ష

పౌష్టికాహార లోపంతో గుర్తించిన చిన్నారులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైనంత కాలం మందులు ఇచ్చే బాధ్యతను ఆరోగ్యశాఖ తీసుకుంటుందన్నారు. పౌష్టికాహారం ఇచ్చే బాధ్యతను మహిళా, శిశుసంక్షేమ శాఖ చేపట్టాలని సూచించారు. చిన్నారులు, మహిళల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనత లోపాలను నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మధ్య సమన్వయంతో పనిచేయాలన్నారు. దీని ద్వారా గ్రామస్థాయిలో రక్తహీనత సమస్యలను పూర్తిగా నివారించగలుగుతామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన పౌష్టికాహారాన్ని చిన్నారులు, మహిళలు తీసుకుంటున్నారా? లేదా? రక్తహీనత సమస్య తగ్గుతుందా? లేదా? అన్నదానిపై విలేజ్ క్లినిక్స్ స్థాయిలో దృష్టి సారించాలని సీఎం జగన్ సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పీహెచ్‌సీ పరిధిలో ప్రతి నెలా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. జీవన శైలిలో మార్పులు కారణంగా వస్తున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యాయామాలపై అవగాహన కల్పించేలా క్యాంపులు నిర్వహించేలా ఉన్నతాధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మండలం లేదా సచివాలయం పరిధిలో ప్రతినెలా ఒకసారి క్యాంపు నిర్వహించేలా చూడాలని సీఎం జగన్ సూచించారు.

### ఖాళీ పోస్టుల భర్తీకి తక్షణ చర్యలు

స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. సంపూర్ణ పోషణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తూ ఈ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు అత్యంత నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్ వాడీల్లో సూపర్ వైజరీ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్నదానిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న డ్రై రేషన్ పంపిణీ పైనా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రేషన్ నాణ్యత విషయంలో ఎక్కడా లోపాలు ఉండకూడదన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందిస్తున్న సమయంలోనే గర్భిణులు, పిల్లలకు టీకాలు అందించారా? లేదా? అని అధికారులను సీఎం జగన్ ఆరా తీశారు. ఒకవేళ టీకాలు మిస్ అయితే వెంటనే వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉన్నారా? లేదా? అంశాన్ని అక్కడే పరిశీలన చేసి పిల్లల్లో పౌష్టికాహారం లోపం ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. ఈ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుని పౌష్టికాహారం అందించాలని సీఎం సూచించారు.

# బీజేపీలో కేసీఆర్‌పై పోటీ చేసేది ఎవరు.?

చేశారు. అసలు ట్విస్ట్ ఏమిటంటే తనతో పాటు బండి సంజయ్ టిక్కెట్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. కేసీఆర్ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారని గజ్వేల్ లో బండి సంజయ్ కు కామారెడ్డిలో తనకు టిక్కెట్ ఇవ్వాలని ఆమె విజ్ఞాపన. అయితే ఇది తన మాటగా కాకుండా. కార్యకర్తలు అలా కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ తన ఉద్దేశం కాదని కానీ వ్యూహాత్మక నిర్ణయాలు పార్టీ తీసుకోవచ్చని ఆమె చెబుతున్నారు.

### గజ్వేల్ నుంచి పోటీ చేస్తానంటున్న ఈటల

విజయశాంతి ట్విట్ బీజేపీ వర్గాల్లో కలకలం రేపింది. ఎందుకంటే బండి సంజయ్ కేసీఆర్ పై పోటీ చేస్తారన్న ప్రచారం ఇంత వరకూ బయటకు రాలేదు. పైగా గజ్వేల్ నుంచి తాను పోటీ చేస్తున్నానని మరో సీనియర్ నేత ఈటల రాజేందర్ పదే పదే ప్రకటిస్తున్నారు. తాను రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నానని హుజూరాబాద్ తో పాటు కేసీఆర్ పైనా గజ్వేల్ లో పోటీ చేస్తానని అంటున్నారు. తననకు చాలా మంది సహకరిస్తున్నారని వారందర్నీ హరీష్ రావు బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈటల రాజేందర్ గజ్వేల్ లో పోటీ చేస్తానని కొంత కాలంగా చెబుతున్నారు. కేసీఆర్ ను ఓడించడమే లక్ష్యమంటున్నారు. అయితే ఇదేమీ పట్టించుకోకుండా బండి సంజయ్ కు గజ్వేల్ టిక్కెట్ కేటాయించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం ఆసక్తికరంగా మారింది.

### పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా పాల్గొనని విజయశాంతి

కామారెడ్డిలో కేసీఆర్ పై ఎవర్ని నిలబెట్టాలన్నదానిపైనా బీజేపీ హైకమాండ్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర స్థాయి నేతను నిలబెట్టాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో విజయశాంతి తన పేరును పరిశీలించాలని చెప్పడం బీజేపీ నేతల్ని కూడా ఆశ్చర్య పరుస్తోంది. కేంద్ర పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయశాంతి ఇటీవలి కాలంలో పార్టీ తీరుపై అంత సంతృప్తిగా లేరు. పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా లేరు.. ఆందోళనల కమిటీ చైర్మన్ గా పదవి ప్రకటించినా పెద్దగా కార్యాచరణ ప్రారంభించలేదు.

### విజయశాంతి డిమాండ్ ను హైకమాండ్ పరిశీలిస్తుందా ?

తెలంగాణ బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ప్రస్తుతం విజయశాంతి దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. తనకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేదని ఆమె చెప్పుకుంటున్నారు. ఒక వేళ వ్యూహాత్మకంగా హైకమాండ్ టిక్కెట్ కేటాయిస్తే మాత్రం తాను రెడీ అంటున్నారు. ఆమె వరకూ విజ్ఞప్తులు ఓకే కానీ బండి సంజయ్ గురించి తాను ట్వీట్ చేయడం ఏమిటన్నది మాత్రం బీజేపీలో కొంత మంది నేతలకు అంతు చిక్కడం లేదు. అదీ కూడా ఈటల రాజేందర్ తాను పోటీ చేస్తానన్న నియోజకవర్గం గురించి కావడం మరింత చర్చనీయాంశమవుతోంది.

# నారా భువనేశ్వరి, లోకేష్ కీలక నిర్ణయాలు

కూడా సిద్ధమయ్యారు. చంద్రబాబు అరెస్టు తర్వాత పలుచోట్ల టీడీపీ కార్యకర్తలు దీన్ని జీర్ణించుకోలేక ప్రాణాలు వదిలారు. వీరి కుటుంబాలను పరామర్శించాలని ఆయన భార్య భువనేశ్వరి నిర్ణయించారు. ఇందుకోసం ప్రతీ వారం రెండు, మూడు ప్రాంతాలకు వెళ్లి ఇలాంటి కుటుంబాలను పరామర్శించాలని నిర్ణయం తీసుకున్నారు. "నిజం గెలవాలి" పేరుతో భువనేశ్వరి ఈ యాత్రలు చేపట్టబోతున్నారు. ఈ మేరకు టీడీపీ వర్గాలు ప్రణాళిక సిద్ధం చేశాయి. మరోవైపు చంద్రబాబు అరెస్టుతో ఆయన అప్పటి వరకూ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ యాత్రలు నిలిచిపోయాయి. అలాగే నారా లోకేష్ యువగళం పాదయాత్ర కూడా నిలిచిపోయింది. దీంతో చంద్రబాబు స్థానంలో ఆయన కుమారుడు లోకేష్ ఈ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాలను చేపట్టబోతున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. అయితే చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిలిచిన తన యువగళం పాదయాత్ర విషయంలో మరో నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు జైలు నుంచి బయటికి వచ్చే వరకూ భవిష్యత్తుకు గ్యారంటీ యాత్రలు చేపట్టబోతున్న నారా లోకేష్ ఆయన బయటికి వచ్చాక తిరిగి యువగళం పాదయాత్ర పునఃప్రారంభించాలని నిర్ణయించారు. అప్పటివరకూ జిల్లాలలో పర్యటిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ యాత్రలతో టీడీపీ క్యాడర్ ను ఉత్సాహపరచాలని భావిస్తున్నారు. దీంతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా నాలుగైదు రోజుల్లో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# షర్మిల పార్టీకి దరఖాస్తులు కరవు

ఇప్పటి వరకూ ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని తెలుస్తోంది. పాలేరు నుంచి షర్మిల పోటీ చేస్తానని ప్రకటించారు. అభ్యర్థులు దొరకకపోతే విజయమ్మతో పాటు బ్రదర్ అనిల్ కుమార్ కూడా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. వీరి పోటీపై ఇంకా క్లారిటీ రాలేదు. అలాగని అభ్యర్థులూ దొరకడం లేదు. అసలు దరఖాస్తు చేసుకునేవారే లేకపోతే ఇక పోటీ దారులను వెతకడం అసాధ్యమన్న మాట వినిపిస్తోంది. తెలంగాణలో మొత్తం 119 నియోకవర్గాలు ఉండగా సగం స్థానాలకు కూడా దరఖాస్తులు అందకపోతే ఏం చేయాలన్నదానిపై షర్మిల ఆలోచన చేస్తున్నారు. పార్టీ ప్రకటన తర్వాత పాదయాత్ర చేసిన షర్మిల పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టలేకపోయారు. ముఖ్య నేతలంటూ ఎవరూ లేరు. కనీసం నియోజకవర్గాల్లో కాస్తంత బలం ఉన్న వారు కూడా లేరు. తన పార్టీ బలంపై మితిమీరిన నమ్మకంతో 119 నియోజకవర్గాలకు పోటీ చేస్తానని ప్రకటించారు. ఇప్పుడు అభ్యర్థుల కోసం వెదుక్కోవాల్సిన అవసరం ఏర్పడింది. దరఖాస్తులు, పోటీ విషయం ఎలా ఉన్నా పార్టీలో షర్మిల ఒక్కరే పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు సూచిస్తున్నాయి.

పార్టీ ఆవిర్భావమప్పుడే తాను ఖమ్మం జిల్లా పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు షర్మిల. ఆ తర్వాత సికింద్రాబాద్, మిర్యాలగూడ అంటూ ప్రతిపాదనలు వచ్చినా షర్మిల పాలేరుపైనే మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు. ఇక, షర్మిల భర్త బ్రదర్ అని, తల్లి విజయమ్మల పోటీ పైనా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. వీరు పోటీ చేసినా చేయకపోయినా పరిస్థితులు ఇలానే కొనసాగితే ఎన్ని చోట్ల నుంచి పోటీ చేస్తారనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సిఉంటుంది. అయితే ఇతర పార్టీల్లో టిక్కెట్లు రాని వారు తమ పార్టీ వైపు చూస్తున్నారని ఆ పార్టీ నేతలు ప్రకటించుకున్నారు. దరఖాస్తుల స్వీకరణకు డెడ్ లైన్ ప్రకటించనందున నామినేషన్ల గడువు పూర్తయ్యే వరకు దరఖాస్తుల స్వీకరణకు సమయం ఉందని, ఆలోగా దరఖాస్తు చేసుకున్న వారికి టికెట్లు ఇస్తామని షర్మిల పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే పార్టీ నుంచి ఎంతో కొంత ఆర్థిక సాయం వస్తుందన్న ఆశతో కొంత మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. కానీ అలాంటి సాయాలు చేసే ఉద్దేశం లేదని చెబుతున్నారు. మొత్తంగా షర్మిల రాజకీయ పయనం అనుకున్నంత సులువుగా సాగడం లేదు. ఎన్నికల్లో ఎన్ని స్థానాల్లో పోటీ చేయగలగుతారో కూడా స్పష్టత లేకుండా పోయింది.

# రాజధాని ఇష్యూతోనే ఎన్నికలకు వెళ్లే వ్యూహమా.?

కానీ మళ్లీ డిసెంబర్ లోపు అని సీఎం జగన్ వాయిదా వేసుకున్నారు.

### న్యాయపరమైన చిక్కులు వస్తాయనే ఆగిపోయారా.?

సీఎం జగన్ దసరాకు విశాఖకు వెళ్లడం కోర్టు ధిక్కరణ అవుతుందన్న అభిప్రాయం ప్రభుత్వం జీవోలు ఇచ్చిన తర్వాత ఎక్కువ మంది నుంచి వచ్చింది. రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు సహా ప్రభుత్వ కార్యాలయాలు వేటినీ తరలించేందుకు వీల్లేదని 2022 మార్చిలో హైకోర్టు స్పష్టమైన తీర్పిచ్చింది. దాన్ని సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా సుప్రీంకోర్టు నిరాకరించింది. కేసు విచారణ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. డిసెంబర్‌లో విచారణ జరగాల్సి ఉంది. ఇలాంటి సమయంలో విశాఖకు కార్యాలయాలు మారిస్తే కోర్టు ధిక్కరణ నేరం అవుతుందన్న ఉద్దేశంతో సీఎం జగన్ ఆగిపోయారని భావిస్తున్నారు.

### డిసెంబర్ లో అయినా వెళ్తారా.?

సుప్రీంకోర్టులో అమరావతి కేసులపై విచారణ డిసెంబర్‌కు వాయిదా పడింది. గత విచారణ సందర్భంగా ప్రతివాదులందరికీ నోటీసులు పంపాలని ఆదేశించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ అప్పీల్‌ను లీడ్ మ్యాటర్‌గా పరిగణిస్తూ తదుపరి విచారణ వాయిదా వేసింది. తదుపరి విచారణ డిసెంబర్ నెలలో చేపడతామని అప్పుడే తేదీని ఖరారు చేస్తామని తెలిపింది. అమరావతిపై తదుపరి చట్టాలు చేయడానికి వీల్లేదని హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చి రిట్ ఆఫ్ మాండమస్ ప్రకటించింది. అయితే చట్టాలు చేయడానికి వీల్లేదని ప్రకటించడం తమ అధికారాల్లో జోక్యం చేసుకోవడమేనని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. అయితే హైకోర్టు తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టును ఆశ్రయించలేదు. ఆరు నెలల ఆలస్యంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసింది. వేగంగా విచారణ చేయాలని పదే పదే ఏపీ ప్రభుత్వ లాయర్లు సుప్రంకోర్టును కోరారు. అయితే విచారణ అంత కంటే ఎక్కువగా ఆలస్యమవుతోంది.

### డిసెంబర్‌లోనూ విచారణ జరగకపోతే రాజధాని అంశంగానే ఎన్నికలకు వెళ్లే ప్లాన్ ఉందా.?

డిసెంబర్ లోనూ న్యాయపరమైన అంశాలపై స్పష్టత రాకపోతే ఇదే అంశాన్ని హైలెట్ చేసుకుని సీఎం జగన్ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. తాను మూడు ప్రాంతాలకు మూడు రాజధానలు కడదామనుకున్నాను కానీ న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసి విపక్షాలు అడ్డుకున్నాయని ఈ సారి గెలిపిస్తే మూడు రాజధాని చేసి తీరుతానన్న నినాదంతో ఆయన ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అందుకే వాయిదాలు వేస్తున్నారని అంటున్నారు. ఎన్నికలకు ముందు న్యాయపరమైన చిక్కులు ఉన్నప్పటికీ విశాఖకు మకాం మారిస్తే ఎన్నికల సమయంలో అనేక సమస్యలు వస్తాయని వెనక్కి తగ్గే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

# దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు

వస్తే ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన పండుగకు జాతీయ పండుగ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2004లో తెలంగాణ రాష్ట్రాన్ని హామీ ఇచ్చిందనీ, అలాంటి నిర్ణయం వల్ల పార్టీకి రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసినా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలతో ముందుకువచ్చిన కేసీఆర్ హామీలను నెరవేర్చలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ధరణి పోర్టల్ కుంభకోణం ద్వారా ప్రజల భూములు లాక్కున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రియాంకగాంధీ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మీ ఆశలు నెరవేరకుండా చేసిందని, మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల ఆకాంక్షలకే విలువ ఇచ్చిందని, రాజకీయ మూల్యం చెల్లించి మరీ తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని తెలిపారు. రాజకీయంగా నష్టమని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, ప్రత్యేక తెలంగాణ కావాలనే స్వప్నాన్ని మీరు నెరవేర్చుకున్నారని ప్రియాంకగాంధీ తెలిపారు. 'సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం దొరుకుతుందని అనుకున్నారు. ఉద్యోగాల కోసం యువత ఆత్మహత్యలు ఆగుతాయని అనుకున్నారు. తెలంగాణ వస్తే రైతుల జీవితం బాగుపడుతుందని ఆశించారు. అయితే బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరు. తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక లక్ష్యాలు నెరవేరాలని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఎప్పుడూ ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల గురించే ఆలోచించారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే రాష్ట్రానికి ఎన్నో జాతీయ సంస్థలను ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఒక రోడ్‌మ్యాప్ రూపొందించింది. ప్రజల కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తీసుకొస్తుంది. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చేలా గ్యారంటీ కార్డు ఇస్తున్నాం' అని ప్రియాంక స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకుంటాం. రాష్ట్రంలో 40 లక్షల మంది యువత ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువత, ఉద్యోగులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలోనూ భారీగా అవినీతి జరుగుతోంది. విద్యాలయాల్లోనూ బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు జరగలేదు. ప్రభుత్వ వర్సిటీలను నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతను ఆదుకుంటాం. అలాగే రైతులకు సంబంధించి అన్ని పంటలకు మద్దతు ధరలకంటే ఎక్కువ చెల్లిస్తాం. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం' అని ప్రియాంక హామీ ఇచ్చారు.

# ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యాలకు టీడీపీ నిరసన

**కాకినాడ** వైస్సార్సీపీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి , నారా భువనేశ్వరి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మేయర్ ఁ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో ముందుగా కాకినాడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ధర్నా నిర్వహినీచారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ నారాయణ స్వామి ఇకనైనా ఇటు వంటి వాగుడు మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ మంత్రులు ప్రజల సేవకంటే జగన్ రెడ్డి సేవలోనే, ఉన్నారని, వారి ఆస్తులు కూడబెట్టుకొనే శ్రద్ధ ప్రజలమీద లేదని, ప్రజల్ని దోచుకు తింటు న్నారని పావని అన్నారు. దోచుకోండి, దాచుకోండి అనే ఏజండా తో మాత్రమే వైసీపీ మంత్రులు పనిచేస్తున్నారని, హత్యలు, దోపిడీలు చేస్తు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని. రాబోయే రోజుల్లో అవినీతి మంత్రులకు జైలు కూడు తప్పదని ఆమె అన్నారు. నారాయణ స్వామి వెంటనే మంత్రి పదవికి రాజీనామ చేయ్యాలని, భువనేశ్వరి కి క్షమాపణ చెప్పాలని పావని డిమాండ్ చేశారు.

# అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రాల్లో రూ. 7,27 లక్షలు పట్టివేత

**జగిత్యాల** జగిత్యాల జిల్లా లోని మల్లాపూర్ మండలం ఓబులాపూర్ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికలల్లో తనిఖీలు భాగంగా పోలీసులు వాహనాలు తనిఖీలల్లో ఒక లక్ష 97 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.. అలాగే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ లింగాపూర్ గ్రామ గండి హనుమాన్ ఆలయం వద్ద పోలీసులు తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కారులో 5 లక్షల 30 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు.. ఈ రెండు చెక్ పోస్ట్ తనిఖీలలో డబ్బులను సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు 7,27 లక్షల రూపాయలు మొత్తం పంపినట్లు మెట్ పల్లి సీఐ లక్ష్మీ నారాయణ తెలిపారు.. ఈ తనిఖీల్లో నాయక్ తహసిల్దార్, ఫ్లయింగ్ స్కాడ్ ఎండి. ఖాదీర్ ,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ఎస్సైలు నవీన్ కుమార్, ఉమా సాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# ఈనెల 20న కనకదుర్గమ్మ దర్శించనున్న సీఎం జగన్

**విజయవాడ** ఈ నెల 20న మూలా నక్షత్రం రోజున సీఎం వైఎస్ జగన్ కనకదుర్గమ్మను దర్శించుకుంటారు. సీఎం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది.. మూలా నక్షత్రం రోజు అమ్మవారిని లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు దర్శించుకుంటారని అంచనా వేస్తున్నాం. దానికి తగినట్లు అదనపు కౌంటర్లు, తాగు నీరు, ప్రసాదాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు.

# శ్రీలీల ఎక్కువగా ఆ పనే చేస్తుందటా..!



ఇప్పుడు తెలుగు చిత్రపరిశ్రమలో అగ్ర కథానాయకురాలిగా అందరి అగ్ర నటుల పక్కన చేస్తూ ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న నటి శ్రీలీల . ఆమె చిత్రాలు 'భగవంత్ కేసరి' ఈ నెల 19న విడుదల అవుతుండగా, ఇంకో సినిమా 'ఆదికేశవ' వచ్చే నెల నవంబర్ 10వ తేదీన విడుదలవుతోంది. 'భగవంత్ కేసరి' లో బాలకృష్ణ కథానాయకుడు కాగా, అందులో శ్రీలీల అతనికి కూతురుగా నటిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకుడు, ఆ సినిమా మీద భారీ అంచనాలు వున్నాయి. ఇక 'ఆదికేశవ' సినిమాలో వైష్ణవ తేజ సరసన నటిస్తోంది. దీనికి శ్రీకాంత్ రెడ్డి దర్శకుడు, ఇది ఒక వ్యాపారాత్మకమైన సినిమా. ఇందులో అన్ని అంశాలూ మిళితమై వుంటాయని చెపుతోంది శ్రీలీల. ఈ రెండు సినిమాలే కాకుండా, శ్రీలీల ఇంకా చాలా సినిమాల్లో నటిస్తోంది. మహేష్ బాబు పక్కన 'గుంటూరు కారం', పవన్ కళ్యాణ్ తో 'ఉస్తాద్ భగత్ సింగ్', మధ్యలో నితిన్‌తో 'ఎక్స్ట్రా ఆర్డినరీ మేన్' సినిమాలో కూడా చేస్తోంది. అయితే ఇలా వరస సినిమాలు చేస్తున్న ఆమె మరి ఎప్పుడు నిద్రపోతుంది, ఇన్ని సినిమాల పాత్రలు ఎలా గుర్తుచుకుంటుంది అంటే, అన్నీ గుర్తుంటాయి అని చెప్తోంది. నేను ఏ సినిమా చేసినా ముందుగా నా సన్నివేశాలని తెప్పించుకుంటాను, అలాగే నేను చేసే సన్నివేశానికి ముందు తరువాత ఏమి జరుగుతుందో దర్శకుడిని అడిగి తెలుసుకుంటాను అని చెప్పింది. అన్నీ గుర్తుంటాయి అని అంటోంది శ్రీలీల. అయితే ఆమె షూటింగ్ నుండి ఇంటికి, లేదా ఒక సినిమా లొకేషన్ నుండి ఇంకో లొకేషన్ కి వెళ్ళినప్పుడు కారులో ట్రావెల్ చేస్తుంది. అయితే కారులోకి ఎక్కగానే ఆమె ఏమి చేస్తుందో తెలుసా? కారులో వెంటనే నిద్రపోతుంది.

"అవును, ఇది నిజం, నేను కారు ఎక్కగానే వెంటనే నిద్రపోతాను," అని చెప్పింది శ్రీలీల. అంటే ఆమె ఎంత బిజీగా వుందో అర్థం అవుతుంది. ఒక తెలుగు అమ్మాయి, చాలా సంవత్సరాల తరువాత ఇలా అగ్ర నటీమణిగా చలామణీ అవుతూ అగ్ర నటుల పక్కన చేస్తూ ఉండటం స్ఫూర్తిదాయకం అనే చెప్పాలి.

### అసలు మీకు అక్కా-చెల్లెళ్లు, కూతుళ్లు లేరా....

# మెహ్రీన్ ఫిర్జాదా



నాని నటించిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది పంజాబీ సొగసరి మెహ్రీన్ ఫిర్జాదా. తొలి సినిమాతోనే యూత్‌లో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకుంది. ఆ తర్వాత మహానుభావుడు, రాజా ది గ్రేట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొడుతూ టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా పేరు తెచ్చుకుంది. అయితే ఈ హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌ల తర్వాత మెహ్రీన్‌ను వరుస ఫ్లాపులు పలకరించాయి. దాంతో ఆమె క్రేజ్ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో రెండు, మూడు సినిమాలున్నాయి. ఇక ఇదిలా ఉంటే తాజాగా మెహ్రీన్ చేసిన ఓ ట్వీట్ నెట్టింట దుమారం రేపుతుంది. రీసెంట్‌గా ఈ పంజాబీ సొగసరి నటించిన సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ అనే వెబ్ సిరీస్ హాట్‌స్టార్‌లో రిలీజైంది. ఎప్పుడూ పద్ధతిగా కనిపించే ఈ బ్యూటీ ఈ వెబ్ సిరీస్‌లో కొన్ని హాట్ సీన్‌లు చేసింది. ఇప్పటివరకు అలాంటి సీన్లు చేయని మెహ్రీన్.. ఈ వెబ్ సిరీస్ కోసం గోడలు బద్దలు కొట్టింది. రెచ్చిపోయి ముద్దు సీన్లలో నటించింది. అయితే మెహ్రీన్ ఇలాంటి సీన్‌లలో నటించడం చూసి కొంత మంది ఫ్యాన్స్ నిరాశ పడ్డారు. దాంతో కొంతమంది బోల్డ్ సీన్స్‌లో నటించినందుకు మెహ్రీన్‌పై విమర్శలు చేస్తున్నారు. ఇక మెహ్రీన్ అలా విమర్శలు చేస్తున్న వారికి తన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చింది. రీసెంట్‌గా నేను ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తూ సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ అనే వెబ్ సిరీస్ చేశాను. ఈ సిరీస్‌లో కొన్ని సీన్లు చూసి నాపై పలువురు విమర్శలు చేస్తున్నారు. కొన్ని కథలు అలాంటి సీన్స్‌ను డిమాండ్ చేస్తాయి. నేను ఒక యాక్టర్‌గా అలాంటి సన్నివేశాలను కథలో భాగంగా చేస్తాను. అందులో చూపించిన సీన్ పెళ్లి తర్వాత ఇష్టం లేకుండా జరిగే శృంగారం వంటిది. ఇది చాలామందిని బాధపెడుతోంది. చాలామంది మహిళలు దీనివల్ల సమాజంలో బాధపడుతున్నారు. కాగా ఆ సీన్ అతి దారుణమైన రేప్‌ని సూచిస్తుంది కానీ, అలాంటి దానిని కొన్ని మీడియా వర్గాలు సెక్స్ సీన్లుగా వర్ణించడం చూస్తుంటే చాలా బాధగా ఉంది. అసలు మీకు అక్కా-చెల్లెళ్లు, కూతుళ్లు లేరా.. వాళ్లకు ఇలా జరిగితే అలాగే మాట్లాడతారా అంటూ ప్రశ్నించింది. వారికి మాత్రం ఇలాంటివి జరగకూడదని ప్రార్థిస్తున్నట్లు తెలిపింది. ఒక యాక్టర్‌గా నేను నటించాను, ఆ సన్నివేశాలేవి నాకు ఇబ్బంది కలిగించలేదు. నేను ఒక నటిగా ఏ పాత్ర అయిన సరే ఆడియన్స్‌కి బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను అంటూ ట్వీట్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

### వామ్మో మహేష్‌బాబుకు


# అన్ని కోట్లా..?



మహేష్-రాజమౌళి సినిమా కోసం అభిమానులతో పాటు యావత్ ఇండియా మొత్తం అమితాసక్తితో ఎదురు చూస్తుంది. ఇప్పటికే రాజమౌళి స్టోరీ లైన్ చెప్పి సినీ అభిమానుల్లో తిరుగులేని అంచనాలు నెలకొల్పారు. పైగా పాన్ వరల్డ్ రేంజ్ సినిమా అంటూ సోషల్ మీడియా హైప్‌తోనే మహేష్ అభిమానుల హార్ట్ బీట్ రెండు రెట్లు ఎక్కువగా కొట్టుకుంటుంది. ఇక ఇవన్నీ వింటుంటే సగటు సినీ ప్రేక్షకుడు సైతం ఎప్పుడెప్పుడు ఈ సినిమా మొదలవుతుందా? అని ఎదురు చూస్తున్నాడు. పైగా ఇప్పుడు రాజమౌళి రేంజ్ హాలీవుడ్‌కు ఎగబాకింది. ఆయన సినిమా కోసం మనమే కాదు మైల్ల దూరంలో ఉన్న పక్క దేశ సినీ ప్రేక్షకులు కూడా ఎదురు చూస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. రాజమౌళి తండ్రి విజేయేంద్ర ప్రసాద్ కనీవినీ ఎరుగని రీతిలో కథను సిద్ధం చేస్తున్నాడట. ఈ సినిమాలో మహేష్ ప్రపంచాన్ని చుట్టే మనిషిగా కనిపిస్తాడని రాజమౌళి ఎప్పుడు క్లారిటీ ఇచ్చేశాడు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా కోసం మహేష్ బాబు తీసుకుంటున్న రెమ్యునరేషన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా కోసం మహేష్ అక్షరాల రూ.110 కోట్లు తీసుకోబుతున్నాడని ఇన్‌సైడ్ టాక్. రాజమౌళితో సినిమా అంటే ఎలాగో రెండేళ్లు మరో సినిమా చేయడానికి వీలుండదు. ఈ క్రమంలో మహేష్ ఇంత మేర రెమ్యునరేషన్‌ను డిమాండ్ చేసినట్లు సమాచారం. మేకర్స్ సైతం మరోమారు ఆలోచించకుండా అడిగిన రెమ్యునరేషన్‌కు ఓకే చెప్పారట. ఇటీవలే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేశారు. ఫైనల్ స్క్రిప్ట్ ని లాక్ చేశారని తెలిసింది. ఈ హై-వోల్టేజ్ యాక్షన్‌కు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు నవంబర్‌లో ప్రారంభమవుతాయి. వచ్చే ఏడాది ప్రథమార్థంలో షూట్ ప్రారంభమవుతుంది. ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించే ముందు మహేష్ బాబు ప్రత్యేకమైన శిక్షణ తీసుకోనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా రానున్న సంగతి తెలిసిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో కథ సాగనుంది. ఇది ఎంతో సాహసోపేతమైన కథ అని విజయేంద్ర ప్రసాద్ ఇదివరకే వెల్లడించారు. ప్రస్తుతం మహేష్ గుంటూరు కారం సినిమాతో బిజీగా గడుపుతున్నాడు. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ఆడియెన్స్‌లో మాములు అంచనాల్లేవు.

# పునీత్ రాజ్‌కుమార్ మరణం

# నేను ఎప్పుడూ ఒప్పుకోను





కన్నడ సూపర్ స్టార్ డా. శివరాజ్ కుమార్ అలియాస్ శివన్న గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. వందకుపైగా సినిమాల్లో నటించిన ఆయన కన్నడలో తిరుగులేని స్టార్‌డమ్ సంపాదించాడు. ఇటీవలే జైలర్ సినిమాలో కామియోలో కనిపించి అభిమానులను థ్రిల్ చేశాడు. ఇక శివన్న నటిస్తున్న లేటెస్ట్ ఫిల్మ్ 'ఘోస్ట్'. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. విజయదశమి కానుకగా.. అక్టోబర్ 19న పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కేరళకు వెళ్లిన శివరాజ్ కుమార్ ఒక ఈవెంట్‌లో తన తమ్ముడు దివంగత కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్‌కుమార్‌ను గుర్తు చేసుకున్నారు. 'ఘోస్ట్'. ప్రమోషన్స్‌లో భాగంగా మాట్లాడుతూ.. పునీత్ రాజ్‌కుమార్ మరణం నాకు ఎప్పటికీ ఒప్పుకోలేని విషయం. పునీత్ నాకంటే 12-13 ఏళ్లు చిన్నవాడు. నేను నా భావాలను వ్యక్తపరచలేను. నేనెప్పుడూ పునీత్ సమాధి వద్దకు వెళ్లను. ఎందుకంటే అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించరు. తాను అలాంటి పద్ధతులను నమ్మే వ్యక్తిని కాదని, పునీత్ చనిపోయానని తాను అంగీకరించగలిగితేనే ఇలాంటివి ఆలోచించడం, చేయడంలో అర్థం ఉంటుందని శివరాజ్ కుమార్ అన్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాను సందేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై సందేశ్ నాగరాజ్ నిర్మిస్తున్నారు. అనుపమ్ ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్య ప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్ మొత్తం మూడు గెటప్స్‌లో అలరించనున్నాడు.

### సిద్దూ జొన్నలగడ్డ ట్రయంగిల్

# లవ్‌స్టోరీ సినిమా ప్రారంభం

**- సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన హీరోయిన్‌లు రాశీఖన్నా, శ్రీనిధి శెట్టిలు**



డీజే టిల్లుతో ఓవర్‌నైట్ పాపులారిటీ తెచ్చుకున్న సిద్దూ.. ఆ క్రేజ్‌ను కాపాడుకునేందుకు తెగ ఆరాటపడుతున్నాడు. సిద్దూకు ఈ సినిమా తెచ్చి పెట్టిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అప్పటివరకు తనవైపు చూడని మేకర్స్ కూడా తలుపు తట్టి మరీ అవకాశాలు ఇస్తున్నారు. అయితే సిద్దూ మాత్రం ఆఫర్లు వస్తున్నాయి కదా అని ఏది పడితే అది చేయకుండా.. కాస్త ఎక్కువ టైమ్ తీసుకున్నా సరే ఆడియెన్స్‌కు బెస్ట్ ఎంటర్‌టైనమెంట్ ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతం సిద్దూ టిల్లూ స్క్వేర్‌తో బిజీగా గడుపుతున్నాడు. ఇక ఇటీవలే సిద్దూ తన కొత్త సినిమాను ప్రకటించాడు. తెలుసు కదా అనే టైటిల్‌తో ప్రముఖ డిజైనర్ నీరజ కోన డెబ్యూ దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఓ స్పెషల్ గ్లింప్స్‌ను కూడా రిలీజ్ చేశాడు. కాగా తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నేచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా వచ్చి సినిమాను లాంఛ్ చేశాడు. ఈ వేడుకకు నితిన్, ఆది, దర్శకులు హరీష్ రెడ్డి, బాబీ, నందినీ రెడ్డిలతో పాటు ఈ సినిమా హీరోయిన్‌లు రాశీఖన్నా, శ్రీనిధి శెట్టిలు వచ్చారు. ప్రస్తుతం ఈ లాంఛింగ్ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమా ఓ ట్రయంగిల్ లవ్‌స్టోరీ అని.. థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుడు ఏమేమి కోరుకుంటాడో అవి పుష్కలంగా ఉండబోతున్నట్లు మేకర్స్ చెప్పారు. ఎమోషన్, ఎంటర్‌టైనమెంట్, హాస్యం ఇలా అన్ని కలిసిన విందు భోజనంలా సినిమా ఉండబోతుందట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ థమన్ స్వరాలు అందిస్తున్నాడు.

### యాక్షన్‌తో ప్రేక్షకుల ముందుకు విజయ్‌దేవరకొండ



విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ కాంబినేషన్‌లో వచ్చిన సూపర్ నేచురల్ కామెడీ థ్రిల్లర్ 'ట్యాక్సీవాలా'. యూనిక్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులని అలరించింది. ఇప్పుడు వీరి కాంబినేషన్ మళ్ళీ రీపిట్ కాబోతోంది. శ్యామ్ సింగరాయ్ తర్వాత రాహుల్ సాంకృత్యన్ మరో ప్రకటన రాలేదు. ఈ గ్యాప్ లో విజయ్ కోసం ఓ కథని రెడీ చేశారు. ఈ స్క్రిప్ట్ పనులు దాదాపు చివరి దశకు వచ్చాయి. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో, పీరియాడిక్ యాక్షన్ మూవీగా ఈ కథ ఉండనుందని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇటివలే వారి నిర్మాణంలో ఖుషీ సినిమా చేశారు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో 'ఫ్యామిలీ స్టార్' మూవీలో బిజీ గా వున్నారు విజయ్. రాహుల్ సాంకృత్యన్ తో చేసే సినిమా వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది.

## బీఆర్ఎస్ కు ఇబ్బందికరంగా మారిన

# యూత్ ఓటర్లు

- వచ్చే ఎన్నికల్లో యూత్ ఓటర్ల మద్దతు ఏ పార్టీకి
- ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వ నిర్లక్ష్యమే యూత్ కు టార్గెట్ గా మారిన బీఆర్ఎస్ పార్టీ
- మంత్రులు ఎంఎల్ఏలపై వచ్చి అవినీతి ఆరోపణలే ప్రభుత్వ కొంప ముంచనుందా
- ఎన్నికలనాటికి యువతను ప్రసన్నం చేసుకోలేకపోతే ఎన్నికల్లో తీవ్రనష్టం చవిచూడాల్సి వస్తుంది.
- కాంగ్రెస్ హామీలకు ఆకర్శితులవుచున్న యవత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే రెండుసార్లు అధికారం పొందిన బీఆర్ఎస్ (భారతీయ రాష్ట్ర సమితి) మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలనే పట్టుదలతో వ్యూహ రచనలు చేస్తు దానికి తగ్గట్లుగానే ప్రతిపక్షాలకు అందనంత ఎత్తులో దూసుకుపోతుంది. టికెట్లు కేటాయింపుల్లోను, హామీల ప్రకటనల్లోను మేనిఫెస్టో రూపకల్పనలోను ఒక అడుగు ముందే ఉంటు ఎన్నికల రణక్షేత్రంలో దూసుకుపోతున్న అధికార బీర్ఎస్ పార్టీకి మిగిలిన రెండు ప్రధాన పార్టీలతో పోల్చుకుంటే ప్రజల్లో ప్రభుత్వపై పెరిగిపోతున్న తీవ్ర వ్యతిరేకత ఆ పార్టీలో గుబులు పుట్టిస్తుంది.ముఖ్యంగా ఎమ్మెల్యేలు మంత్రులపై వినిపిస్తున్న అవినీతి ఆరోపణలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. అంతే కాకుండా నీళ్లు, నిధులు, నియామకాలు అన్న మౌలిక సూత్రాలపై తెలంగాణను సాధించుకున్న తర్వాత నీళ్లు, నిధుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కొంతమేర సంతృప్తి పరచినప్పటికి నియామకాల విషయంలో మాత్రం పూర్తిస్థాయిలో విఫలమవడంతో ప్రభుత్వంపై యువతలో తీవ్ర అసంతృప్తి పేరుకు పోయింది.

పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలు, సింగరేణి వంటి ప్రభుత్వ సంస్థలలో నామమాత్రపు ఉద్యోగాలను కల్పించగలిగి నప్పటికి పూర్తిస్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వార ఉద్యోగ నియామక నోటిఫికేషన్ల విడుదలలో మాత్రం తీవ్ర జాప్యం చేయడం, ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల అయినా ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో లీకుల ద్వారా జరిగిన రచ్చ ప్రభుత్వ ప్రతిష్టను భారీ ఎత్తున పతనం చేసింది.దీంతో యువతలో పెద్ద ఎత్తున అధికార బీఆర్ఎస్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుండగా, ఇది వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారబోతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి కనిపించడం వల్ల మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి కారణాలతో ఆ వయసు ఓటర్లలో బీఆర్ఎస్ కు మద్దతు కనిపిస్తున్నప్పటికీ యూత్ ఓటర్లు మాత్రం అధికార పార్టీపై గుర్రుగానే ఉన్నట్లు తెలుస్తుంది.

వీరంతా ఇప్పుడు కాంగ్రెస్ ఇస్తున్న హామీలు,గ్యారంటీలకు ఆకర్శించ బడుచున్నట్లుగా కనిపిస్తుంది.

మరి ప్రచార గడువు ముగిసే లోపు యూత్ ఓటర్లను అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రసన్నం చేసుకోలేకపోతే మాత్రం అది ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపే ఆంశంగా మారే ప్రమాధం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి చూడాలి కేసీఆర్,యూత్ ఓటర్లను ఎలా ఆకర్శిస్తాడో

## ప్రయాణికులను ఎక్కించుకోకుండా

# ఖాళీగా వెళుతున్న బస్సులు

- నాన్ స్టాప్ బస్సుల పేరుతో ఆర్టీసీకి నష్టం
- ఖాళీగా తిరుగుతున్నాయి తప్ప ప్రయాణికులు ఎక్కించుకోవడం లేదని ఆరోపణలు
- నాన్ స్టాప్ బస్సులను తొలగించండి ప్రయాణికులకు, ఆర్టీసీకి ఉపయోగం లేదు






నలగొండ (ప్రశ్న న్యూస్) ఆర్టీసీ సంస్థకు లాభాలు తీసుకువచ్చి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరావేయవలసిన ఆర్టీసీ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నల్లగొండ నుండి హైదరాబాద్ వస్తున్న టీఎస్ 0 5 జెడ్ 0241 నాన్ స్టాప్ బస్సు అంటూ బస్సు ఖాళీగా ఉన్న ప్రయాణికులను ఎక్కించుకోకుండా డ్రైవర్ ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ నీ లాభాల బాటలో నడిపించాలని అధికారులు చూస్తుంటే డ్రైవర్లు మాత్రం బస్ స్టాప్ లలో వాహనాలు ఆపకుండా ప్రయాణికులను ఎక్కించుకోకుండా ఖాళీగా నడపడం విడ్డూరంగా మారింది. నాన్ స్టాప్ బస్సులు వలన ప్రయాణికులు రోడ్లపై వేచి చూస్తున్న బస్సు ఖాళీగా వెళుతుంది కానీ ఎవరిని ఎక్కించుకోకుండా పోవడంతో ఆర్టీసీకి నష్టం వస్తుందని వెంటనే నాన్ స్టాప్ బస్సులను తొలగించి ఆర్టీసీకి లాభం వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బీజేపికి అధికారం దక్కితే

# బీసి వర్గానికే సీఎం పదవి

- 40 మంది అభ్యర్థులతో బీజేపి మొదటి జాబితా సిద్ధం
- మొదటి జాబితాలో అత్యధికంగా బీసీలకు ప్రాధాన్యం
- మోడీ పాల్గోనే విధంగా హైదరాబాద్ లో భారీ బహిరంగ సభకు రూపకల్పణ
- ఈ నెలలోనే అమిత్ షా, యోగి ఆధిత్యనాథ్ తెలంగాణ పర్యటనలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అన్ని పార్టీలలో ఆందోళన మొదలైంది.ఇక అందరికంటే ముందుగా ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ అభ్యరర్థులను ప్రకటించి ప్రచారాలు కూడా మొదలుపెట్టారు.ఇక కొంతమంది అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్ మరికొంత మందిని అభ్యర్థిత్వాలను పెండింగులో పెట్టింది.అయితే ఇప్పటి వరకు ఎలాంటి అభ్యర్థులను ప్రకటించకుండా బీజేపి పార్టీ మాత్రం అయోమయంలో కూరుకుపోయింది.ఇక తెలంగాణలో బీజేపికి సరైన క్యాడర్ లేదు. అయితే 40 మందితో బీజేపి మొదటి జాబితా రెడీ అయినట్లు తెలుస్తోంది. ఇక ఈ మొదటి జాబితాలో అభ్యర్థులు దాదాపు కన్ఫామ్ అయినట్లే అని తెలుస్తుంది. అలాగే ఈ మొదటి జాబితాలో ఎక్కువ బీసీలకే సీట్లు కేటాయించినట్లు సమాచారం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బీసీలకు సీట్లు కేటాయించి బీసీ ఓట్లన్నీ తమ వైపు మళ్ళించుకోవాలని బీజేపి వ్యూహం. ఇక గజ్వేల్, హుజురాబాద్ రెండు స్థానాల నుండి ఈటెల రాజేందర్ పోటీకి దిగుతుండగా, కామారెడ్డిలో విజయశాంతి, కరీంనగర్ లో బండి సంజయ్, అంబర్ పేట్ లో కిషన్ రెడ్డి,నిజామాబాద్ లో ధర్మపురి అరవింద్ వంటి వాళ్ల పేర్లు మొదటి లిస్టులో ఉండబోతున్నట్లు విశ్వాసనీయ సమాచారంఇక మిగిలిన నియోజక వర్గాలలో చాలా వరకు కార్పొరేటర్లనే ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలబెట్టబోతున్నట్టు సమాచారం. అలాగే కాంగ్రెస్ నుండి బీజేపీలోకి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఈసారి మునుగోడు కాకుండా ఎల్బీనగర్ టికెట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇక మునుగోడు నుండి రాజగోపాల్ రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మిని ఎన్నికల బరిలో దింపబోతున్నారని వార్తలు గుప్పుమంటున్నాయి.అలాగే బీసీలను ఆకర్షించడానికి హైదరాబాదులో బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా, ఇక ఈ సభకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ నెలలోనే అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ వంటి వాళ్లు రాష్ట్రంలో పర్యటించ బోతున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపి అధికారంలోకి వస్తే సీఎం ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుచున్న తరుణంలో ఇప్పటికే సీఎం సీట్ పై ఇటు కిషన్ రెడ్డి, అటు బండి సంజయ్, మరోవైపు ఈట ెల రాజేందర్ ఆశ పెట్టుకోగా బీజేపి సన్నిహిత వర్గాల నుండి విని పిస్తున్న సమాచారం ప్రకారం సీఎం పదవిని బీసీలకు ఇవ్వాలని బీజేపి అధిష్టానం ఆలోచన చేస్తుందని విశ్వాసనీయ సమాచారం

## కేసీఆర్‌పై పోటీ చేసేందుకు

# తన పేరు పరిశీలించండి

### - ట్విట్టర్ వేదికగా విజయశాంతి విజ్ఞప్తి



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్):** బీజేపీ సీనియర్ నేత విజయశాంతి కొత్తగా తెరపైకి తెచ్చిన ప్రతిపాదనలు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ మేరకు విజయశాంతి చేసిన ట్వీట్ సోషల్ మీడయా వేదికగా దుమారమే రేపుతోంది. గత కొంతకాలంగా బీజేపీలోనే ఉన్నప్పటికీ విజయశాంతి అంతగా ప్రచారంలోకి రావడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా..? చేస్తే ఎక్కడి నుంచి బరిలోకి దిగుతారన్న దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. అయితే తాజాగా చేసిన ప్రతిపాదన సంచలనంగా మారతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేసేందుకు తన పేరు పరిశీలించాలంటూ ఆమె ట్విట్టర్ వేదికగా విజ్ఞప్తి చేశారు. అంతేకాదు తనతో పాటు పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పోటీ అంశాన్ని కూడా ప్రధానంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఈసారి ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అప్పటిలాగే గజ్వేల్ నియోజకవర్గంతో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగేందుకు ప్లాన్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కామారెడ్డి నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని విజయశాంతి బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గం నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పేరును కూడా పరిశీలించాలంటూ కోరారు. అయితే ఇది తన మాటలా కాకుండా.. సగటు తెలంగాణ బీజేపీ కార్యకర్త కోరుకుంటున్నారంటూ చెప్పుకొచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఉద్దేశం తనకు లేదని ముందు నుంచి చెప్పుకుంటూ వచ్చిన విజయశాంతి.. అధిష్టానం తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు తెలంగాణను కాపాడేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీయే సరైన వేదిక అని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అంటున్నారు. కేసీఆర్‌ను ఓడగొట్టాలని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో ప్రజలను కేసీఆర్ పెట్టిన ఇబ్బందులు చూసే గజ్వేల్‌లో పోటీ చేయాలని ఫిక్స్ అయ్యానన్నారు ఈటల. తాను గజ్వేల్‌కు వెళ్లకముందే.. వందలాది మంది నేతలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజల హృదయాల్లో కేసీఆర్ ఉన్నారో.. తామున్నామో వచ్చే నవంబర్ 30న తేలిపోతుందన్నారు. అభివృద్ధి, ఆత్మగౌరవానికి ప్రత్యామ్నాయం కాదని గజ్వేల్ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు ఈటల రాజేందర్. అయితే తాజాగా విజయశాంతి ట్వీట్ భారతీయ జనతా పార్టీ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఇదిలావుంటే బండి సంజయ్.. కేసీఆర్ పై పోటీ చేస్తారన్న ఇప్పటి వరకు రాలేదు. పైగా గజ్వేల్ నుంచి తాను పోటీ చేస్తున్నానని ఈటల రాజేందర్ పదే పదే చెబుతూ వస్తున్నారు. తాను రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నానని హుజూరాబాద్ తో పాటు కేసీఆర్ పైనా గజ్వేల్ లో పోటీ చేస్తానని అంటున్నారు. తననకు చాలా మంది సహకరిస్తున్నారని వారందర్నీ హరీష్ రావు బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాజాగా బండి సంజయ్ గజ్వేల్ నుంచి పోటీ అంశం ఆసక్తికరంగా మారింది. మరోవైపు కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ అంశం బీజేపీ హైకమాండ్ ఇంకా నిర్ణయానికి రాలేదు. రాష్ట్ర స్థాయి నేతను కేసీఆర్‌పై బరిలోకి దింపాలని యోచిస్తోంది. ఈ క్రమంలో విజయశాంతి తన పేరును పరిశీలించాలంటూ సోషల్ మీడియా వేదిక చెప్పడం.. బీజేపీ నేతలను కాస్త తికమక పెట్టేలా ఉందని భావిస్తున్నారు. కేంద్ర పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయశాంతి.. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆందోళనల కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించినా పెద్దగా ఎక్కడా కనిపించలేదు. అలాంటిది బీజేపీ తొలి జాబిత సిద్ధం చేస్తున్న తరుణంలో.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరం అని చెప్పుకుంటూనే హైకమాండ్ టిక్కెట్ ఇస్తే మాత్రం రెడీ అంటున్నారు. ఆమె వరకూ ఓకే కానీ.. బండి సంజయ్ పేరును కూడా ప్రస్తావించడం మాత్రం బీజేపీ నేతల్లో అంతు చిక్కని ప్రశ్నగా మారింది.

## సైబరాబాద్‌లో పట్టు చీరల

# లారీ సీజ్



- నగరంలో కోట్లల్లో నగదు, బంగారం, వెండి, మాదకద్రవ్యాలు సీజ్
- రెండు కోట్ల ఇరవై ఆరు లక్షల విలువైన పట్టు చీరల లారీ సీజ్
- నాకబందీలో నయా ఆలోచనలతో అడ్డంగా బుక్కయ్యాతున్న కేటుగాళ్లు






**బాచుపల్లి( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రములో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది వివిధ పార్టీల్లో ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ఉన్నా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి వివిధ రకాల తాయిలాలను అందజేసి శాసన సభ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అడ్డదారి తొక్కుతున్న అభ్యర్థులు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పోలీస్ నాకా బంది ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో జంట నాగరాల్లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన తనికీల్లో లెక్కకు మించిన కోట్ల రూపాయల నగదు సీజ్ చేయడమే కాక బంగారం,వెండి కేజీల కొద్దీ దొరకడం అధికారుల్లో ఆశ్చర్యం కలిగిస్తుంది. నగరమే కాకుండా నగర సరిహద్దల్లో కూడా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనికీలు చేయగా కళ్ళు భైర్లు కమ్మే మద్యం సీసాలు వెలుగు చూస్తున్నాయి. అలాగే వీటికి తోడు అంతర్జాతీయ ముఠా నాయకులు మాదాక ద్రవ్యలు సరఫరా చేస్తుంటే తనికెల్లో వెలుగు చూడగా ఉన్నత అధికారులు ఐపీఎస్ లకు చెమటలు పట్టిస్తున్నాయి.ఎన్నికల అధికారి ఆదేశల మేరకు విలువైనవస్తువులు,నగదు, మద్యం బాటిల్లు, వాహనాలు కూడా పోలీసులు సీజ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్వాసనీయ సమాచారం మేరకు ప్రగతి నగర్ లోని పంచవటి అపార్ట్మెంట్ లో పోలీస్ లు దాడులు చేయగా పెద్ద ఎత్తున 2.26కోట్ల విలువైన పట్టు చీరల లారీ ని స్వాధీనంచేసుకున్నారు.ఏపి16టియు 3280 భారీ వాహనాన్ని సీజ్ చేసిన పోలీసు అధికారులు.పోలీసులు దర్యాప్తు చేయగా వరంగల్ కాసం పుల్లయ్య మంగళ్య షాప్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునెందుకా? ఇతరేత్ర కారణాలు పై బాచుపల్లి పోలీస్ లు దర్యాప్తు చేపట్టారు.అదేకాక నిన్న సాయంత్రం మెట్టుగూడ ఆలుగడ్డ బావి ప్రాంతంలో పోలీసులు తనికీలు చేస్తుండగా గుర్తు తెలియని వాహనం కానిస్టేబుల్ మహేష్ ని ఢీకొట్టి పారిపోయారు. సంఘటన స్థలం నుంచి మహేష్ ని వైద్యం కోసం హాస్పిటల్ కి తరలించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588